
2వ పేజీలో..

## మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి


**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త ఆగస్టు 11
మండల ప్రత్యేక అధికారులు

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 12, ఆగస్టు 2025 16 పేజీలు



# రికవరీ

- విఓఏలు, సీసీలు, బుక్ కీపర్లు, ఆర్పీల మాయాజాలం
- సోషల్ ఆడిట్లో వెలిగి చూసిన అక్రమాలు
- జిల్లాలో రూ.66.30 లక్షల నిధుల దుర్వినియోగం
- పీడీ హెచ్చరికతో వసూలైన రూ.20.19 లక్షలు
- జిల్లాలో పేరుకపోతున్న 30.94 కోట్ల స్త్రీనిధి బకాయి నిధులు
- రికవరీ యాక్టులమలకు అడుగులు

## స్త్రీనిధి రుణాలు పక్కదారి



**భువనగిరి, ప్రభాతవార్త :** జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో మంజూరు చేసిన స్త్రీనిధి రుణాల్లోరూ 66 లక్షల 30 వేల 637 రూపాయలు దుర్వినియోగయ్యాయి. ఇప్పటివరకు రూ. 20 లక్షల 19వేల 13 రూపాయలుకోట్లు రికవరీ చేశారు. ఇదిలా ఉంటే పేదరిక నిర్మూలన, మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళ సంఘాల ద్వారా స్త్రీనిధి రుణాలు మంజూరుచేస్తోంది. అయితే, కొందరు ఉద్యోగుల తీరుతోరుణాలు, రుణవాయిదాల సొమ్ము పక్కదారి పడుతోంది. సెర్ప్, మెప్మా ద్వారా మహిళా సంఘాలకుఅందాల్సిన బ్యాంకురుణాలుదుర్వినియోగమవుతున్నాయి.

2 లో..

# అతివల రక్షణకు

- అంతర్గత ఫిర్యాదుల కమిటీలు
- కొనసాగుతున్న కమిటీల నియామకం
- లైంగిక వేధింపులకు గురి చేస్తే కమిటీలకు ఫిర్యాదు
- మండల, జిల్లాస్థాయిలో కమిటీల నియామక ప్రక్రియ పూర్తికి చర్యలు
- మహిళల హక్కులపై అవగాహన



**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** సమాజం సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది. మానవులు కంప్యూటర్ యుగంలో జీవనం సాగిస్తున్నారు. మానవ జీవనం యంత్రంలా తయారయింది. నిత్యం బిజీ బిజీగా గడిపితేనే కుటుంబాలు గడిచే పరిస్థితులు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకోక తప్పదు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు చేయడంతో పాటు నిత్యం కూలి పనులకు వెళ్లేవారు కూడా ఉన్నారు. ఇంట్లో భార్యా,భర్తలు ఏదో ఒక పని చేసుకుంటేనే ప్రస్తుత రోజుల్లో కుటుంబాలు గడిచే పరిస్థితి. ఒక్కరి సంపాదనపై కుటుంబాన్ని పోషించాలంటే ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతాయని చెప్పక తప్పదు.

2 లో..

## రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

బీబీనగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిందని, విద్యార్థులు సకల సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మండల పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ కళాశాల,స్కూల్ ను కలెక్టర్ హనుమంతరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ



2 లో..

# రికవరీ

**(మొదటి పేజీ తరువాయి..)**

ముఖ్యంగా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి,వడ్ల కొనుగోళ్లలో కీలకంగా వ్యవహరించే పొదుపు సంఘాల లెక్కలు సరిచేసే కొంతమంది వీవో ఏలు, ఆర్పీలు,సీసీలు చేతివాటం ప్రదర్శి స్తున్నారనే విమర్శలుఉన్నాయి. స్వయం సహాయక సంఘాల్లోని నిరరాస్యులైన మహిళల అవసరాన్ని ఆసరాగాతీసుకుంటూఅందినకాడికి దండుకుంటున్నారు.పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు ఆర్థిచేయూత ఇచ్చేందుకు 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీనిధి బ్యాంకు ఏర్పాటు చేసింది.దీనినుంచి రుణాలు మంజూరు చేస్తూ మైక్రో ఫైనాన్స్ నిర్వాహకుల అధికవడ్డీల బారీనుంచి కాపాడాలనేది దీని లక్ష్యం. ఇందులో పేద మహిళలకుస్వయం సహాయక గ్రూపుల పేరిట సభ్యత్వంఇస్తూ ప్రతినెలా కొంత పొదుపు చేయించేలా ప్రణాళిక రూపొందించింది. ఇలా ఒక్కో గ్రూపులో 10మంది మహిళలను సభ్యులుగా చేర్చుకుం టారు.ఆరు నెలల కాల పరిమితి పూర్తి చేసుకున్న ప్రతీగ్రూపు రుణం పొందేందుకుఅర్హత సాధిస్తుంది. రుణం తీసుకున్న సభ్యునెలసరి వడ్డీని బ్యాంకు ఖాతాలో జమచేయాల్సి ఉంటుంది. అయితే, రుణాలు మంజూరు చేయించే సమయంలోనే కొంతమంది ఆర్పీలు ప్రతీసభ్యురాలి నుంచిచెల్లించే నగదుపై రూ.500 రూ.1000 వరకుకమీషన్ వసూలు చేస్తున్నారన్న ఆరోపణ లేకపోలేదు .రుణం రికవరీ సమయంలో వసూలు చేసివాయిదా డబ్బులను సైతం కొందరు ఆర్పీలుబ్యాంకులో చెల్లించకుండా తమ సొంతానికి వినియోగి స్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అధికారుల పర్యవేక్షణ కరువైక్షేత్రస్థాయిలో మహిళలు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారా లేదన్న కోణంలో దృష్టి సారించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే పొదుపు సంఘాలు నెలకొన్న గందరగోళంగా మారుస్తున్న పరిస్థితులకు విసుగు చెందిన కొంతమంది మహిళా సంఘాల సభ్యులు సమ భావన సంఘాల నుంచి తప్పుకుంటున్న సంఘటన లు సైతం లేకపోలేదు. కాగా జిల్లాలో స్త్రీ నిధి రుణాల కింద మహిళా సంఘాలకు రూ.246.03 కోట్లు మంజూరు చేస్తే అందులో తిరిగి 42.95 కోట్లు వసూలు కావాల్సి ఉండగా కేవలం 11.98 కోట్లు మాత్రమే వసూలు జరిగింది మరో 30.94 కోట్ల బకాయి నిధులు స్త్రీనిధి కింద వసూలు కావాల్సి ఉంది .

**నిధుల దుర్వినియోగం జరిగింది ఇలా..**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో అనేక మండలాల్లో స్త్రీ నిధి పథకంలో అనేక నిధులు దుర్వినియోగం జరిగాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆలేరు మండలం కోలన్ పాక గ్రామంలో 2024 25 సంవత్సరములో ఐదు లక్షలు దుర్వినియోగం జరిగితే అందులో 2, లక్షల 51వేలు,225 మాత్రమే రికవరీ చేశారు .అలాగే ఆత్మకూరు మండలంలో మోరిపిరాల గ్రామంలో 2022 23 ఆర్థిక సంవత్సరంలో 8లక్షల 4వేల63 రూపాయిలు దుర్వినియం జరిగితే ఇప్పటివరకు 54వేల రూపాయలు మాత్రమే వసూలు చేయగా మరో 7లక్షల 85వేల 963 రూపాయలు వసూలు చేయాల్సి ఉంది. చౌటుప్పల్ మండలం దేవలనాగారం గ్రామంలో 2022 23 ఆర్థిక సంవత్సరంలో 3లక్షల 94వేల 266రూపాయల దుర్వినియోగం జరిగితే 1,లక్షల 68వేల 560 మాత్రమే వసూలు జరిగింది. ఎం తుర్కపల్లి మండలంలో మొతిరా ౨ తండా గ్రామంలో 202203 ఆర్థిక సంవత్సరంలో 4లక్షల18 వేల899 రూపాయల నిధుల దుర్విని జరిగితే నేటి వరకు నయా పైసా రికవరీ జరగలేదు. రాజపేట మండలం బొందుగుల గ్రామంలో 202223 ఆర్థిక సంవత్సరంలో 4లక్షలు దుర్వినియోగం జరిగితే 2 లక్షల రూపాయలు మాత్రమే రికవరీ జరిగింది .వలిగొండ మండలం గొల్లపల్లి గ్రామంలో 2022 23 ఆర్థిక సంవత్సరంలో ఐదు లక్షల 84 వేల 993 రూపాయిల నిధులు అధికారం జరిగితే కేవలం 1,58 వేల రూపాయలు మాత్రమే రికవరీ జరిగింది. అదే మండలంలోని అరూరు గ్రామంలో 202223 ఆర్థిక సంవత్సరంలో 2,లక్షల50వేల రూపాయల నిధులు దుర్వినియోగం జరిగితే కేవలం ఒక లక్ష 30 వేలు మాత్రమే రికవరీ జరిగింది. వెల్వర్తి గ్రామంలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో 2,00,000 దుర్వినియోగం జరిగితే కేవలం 80000 మాత్రమే రికవరీ జరిగింది . బూర్ల గడ్డ గ్రామంలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో 3 లక్షల 22 వేల 912 రూపాయలు దుర్వినియోగం జరిగితే కేవలం ఒక లక్ష రూపాయలు మాత్రమే రికవరీ జరిగింది .మిగిలిన నిధులను రికవరీ చేసేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి పక్కా ప్రణాళికతో రికవరీ యాక్ట్ ఉపయోగించేందుకు సిద్ధమవుతున్నారు.

**100శాతం రికవరీ చేస్తాండి : ఆర్డిఎ పిడి టి .నాగిరెడ్డి**

స్త్రీనిధి రుణాల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం, గతంలో అక్రమాలకు పాల్పడిన వారినుంచి 100శాతం సొమ్ము రికవరీ చేస్తామని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి .నాగిరెడ్డి తెలిపారు. ఇప్పటికేరుణాలు పొంది తిరిగి చెల్లించని వారిపైరెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగిస్తామని ఆయన హెచ్చరించారు .

# అతివల రక్షణకు

**(మొదటి పేజీ తరువాయి..)**

కంప్యూటర్ యుగంలో పురుషులతోపాటు మహిళలు ఉద్యోగాలతో పాటు వివిధ పనులలో పోటీపడుతున్నారు. కొన్ని రంగాలలో మహిళలే పురుషుల కంటే పై చేయిగా ఉన్నారు. ఈ పనులు చేసే చోట మహిళలు పలు సందర్భాల్లో వేధింపులకు గురవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్న ఈ సమాజంలో వారికి పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ నేపథ్యంలోనే మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురికాకుండా ఉండేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. సూర్యాపేట జిల్లాలో శ్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేస్తుంది. జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. ప్రతి మండల స్థాయిలో, జిల్లాస్థాయి లో అంతర్గత ఫిర్యాదు కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. పదిమందికి మించి ఉద్యోగులు పనిచేసే చోట ఈ కమిటీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళలు లైంగిక వేధింపులకు గురైతే ఈ కమిటీలకు ఫిర్యాదు చేయవచ్చు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 ప్రకారము అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్ తదితర చోట్ల ఈ కమిటీలు ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా ఇటుక బట్టీలు, భవనాల నిర్మాణము, ఉపాధి హామీ పథక కూలీలు పనిచేసే చోట, మరి కొన్ని ప్రాంతాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి మహిళల భద్రతకు, రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. సంఘటిత రంగంలోని కార్యాలయాలు, విద్యాసంస్థలు తదితరచోట్ల పదిమందికి మించి ఉద్యోగులు పురుషులు, మహిళలు కలిసి పని చేస్తే అక్కడ అంతర్గత కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. సదరు కార్యాలయాలలో, విద్యాసంస్థల్లో మహిళా ఉద్యోగులను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అంతర్గత కమిటీలకు ఫిర్యాదు చేయవచ్చు. లైంగిక వేధింపులకు గురైతే బాధిత మహిళ ఆన్లైన్లో సంబంధిత పోర్టల్లో ఫిర్యాదు చేస్తే కమిటీ సభ్యులు అంతర్గతంగా విచారణ చేస్తారు. నివేదికలను జిల్లా అధికారికి పంపిస్తారు. వేధింపులకు గురి చేసినట్లు రుజువు అవుతే నేర తీవ్రతను బట్టి నిందితుడుపై 60 రోజుల్లో చర్యలు తీసుకుంటారు. అంతేకాకుండా బాధిత మహిళలకు న్యాయ సహాయం అందించేందుకు సఖి కేంద్రాలు సహకరిస్తాయి. ఇది ఇలా ఉండగా పదిమంది కంటే తక్కువగా ఉన్న కార్యాలయాలతో పాటు భవన నిర్మాణ రంగం, వ్యవసాయం, రైతు బజార్లు వంటి అసంఘటిత రంగంలో పనిచేసే మహిళల భద్రతకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్థానిక ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేస్తున్నారు. కమిటీ సభ్యులు అక్కడ మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ లైంగిక వేధింపుల నిరోధక చట్టం, మహిళల హక్కులపై అవగాహన కల్పిస్తారు. రోజురోజుకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో కార్యాలయాల సంఖ్య పెరుగుతుంది. జీవనంలో భాగంగా ఏదో ఒక ఉద్యోగం చేసుకోక తప్పదు. ఈ క్రమంలో ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్నారు. పరిస్థితుల నేపథ్యంలో వేధింపులకు గురవుతే రక్షణ కల్పించేందుకుగాను అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఎంతగానో దోహదపడతాయి. ప్రభుత్వము మహిళల రక్షణ నిమిత్తం ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. మహిళల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుంది. ఉద్యోగ, రాజకీయ రంగాలలో 33!! రిజర్వేషన్లు మహిళలకు కేటాయించిన సంగతి తెలిసిందే. దీంతో మహిళలు రిజర్వేషన్లను ఉపయోగించుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందడంతో పాటు రాజకీయ రంగంలో కూడా రాణిస్తున్నారు.

ఈ క్రమంలోనే మహిళల రక్షణకు ప్రభుత్వము పకడ్బందీగా చట్టాలను అమలు చేస్తుంది. ఇప్పటికే మహిళల రక్షణకు, భద్రత కు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వము మరో అడుగు ముందుకేసి అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి భద్రతా చర్యలను చేపట్టింది. ఈ కమిటీలు తమకెంతో భరోసానిస్తున్నాయని భద్రతను కల్పిస్తాయని ధైర్యాన్ని నింపుతాయని మహిళలు అంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కమిటీల ఏర్పాటు కొనసాగుతుంది.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట

చేశారు.టీచర్లు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి అందరూ వచ్చారా అని పరిశీలించారు. రోజు మెనూ ప్రకారం, రుచికరమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈరోజు మధ్యాహ్నం నులిపురుగుల నివారణ కై ఆల్బెండజోల్ మాత్రల ఇచ్చారా వేసుకున్నారా అని విద్యార్థులను అడగడం జరిగింది.ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన విద్యార్థులు ఇక్కడి పరిస్థితులు అలవాటు చేసుకున్నారా,ఇంకా ఎవరైన హోమ్ సిక్ తో ఇబ్బంది పడుతున్నారా,అలాంటి వారిని గుర్తించి వాళ్ళతో కలిసి మాట్లాడి వారితో స్నేహంగా పూర్వకంగా ఉండండి అని టీచర్లకి తెలుపడం జరిగింది.ఈ సంవత్సరం ప్రభుత్వం తరుపున విద్యార్థులకి ఇచ్చిన కొత్త డ్రెస్ , షూస్, ప్లేట్ ఇతర వస్తువలను పరిశీలించారు. విద్యార్థులందరికీ ఇచ్చారా ఇంకా ఎవరైనా ఉన్నారా ఇవ్వకుండా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు.



# మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదును స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను,ఇతర ప్రభుత్వ సంస్థలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులపై ఉందని అన్నారు. వారి పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను తరచు ప్రత్యేక అధికారులు తనిఖీ చేయడమే కాకుండా, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షిస్తూ మండలాల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని ప్రభుత్వ కార్యక్రమాలు, సంస్థలను తనిఖీ చేసినప్పుడే ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుందని, అందువల్ల ఇకపై తప్పనిసరిగా ప్రతి ప్రత్యేక అధికారి రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలతో పాటు, ఇతర సంస్థల ను సందర్శించి ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలు తీరును తప్పనిసరిగా తనిఖీచేయాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల సందర్శన సందర్భంగా సీజనల్ వ్యాధుల తో పీహెచ్సీలకు వస్తున్న రోగులు ,అందిస్తున్న సేవలు, మందుల అందుబాటు వంటి వివరాలను చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ,జిల్లా అధికారులు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పై రూపొందించిన "హర్ ఘర్ తిరంగా హర్ ఘర్ స్వచ్ఛత" గోడపత్రికను ఆవిష్కరించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు,ఇంచార్జ్ డి ఆర్ ఓ నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,ఆర్ డి ఓ లు రమణారెడ్డి, శ్రీదేవి ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు

# రూ.22 లక్షల గంజాయి పట్టివేత..

**-ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయి స్వాధీనం**

**-చాకచక్యంగా ఛేధించిన ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం**

భద్రాచలం, ప్రభాతవార్త:




ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయిని తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పట్టుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.22 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.హైదరాబాద్‌కు చెందిన ఒక అద్దెకారును కిరాయికి తీసుకొని కారులో ఒరిస్సా ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి కారులో 43 కిలోల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీంకు పట్టుబడ్డాడు.సురేందర్ సింగ్ (23) రాజ్‌కోట్, రాజస్థాని స్వంత స్వగ్రామం కాని చాల కాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్న సురేందర్ గత కొంత కాలంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని విచారణలో వెల్లడయ్యింది.భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీమ్ ఎస్సై శ్రీధర్‌రావు, హెడ్‌కానిస్టేబుళ్లు ఎంఏ ఖరీమ్, జి.బాలు, కానిస్టేబుళ్లు వెంకట్, సుధీర్, హరిష్, వీరబాబు, ఉపేందర్‌లు కలిసి పక్కా సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు.తెలంగాణకు చెందిన కారులో గంజాయిని స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ అభినందించారు.

# మారుమూల గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఇప్పటికే ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందిస్తుంది

గిరిజన ప్రజలకు నైస్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషకరం

గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించాలి

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు ॥** మారుమూల గిరిజన ప్రాంతాలు, చెంచు గూడెంలు, పెంటల్లో నివసించే గిరిజనులకు సరైన వైద్య సేవలు అందక ఇబ్బంది పడకుండా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా కృషి చేస్తున్న నైస్ స్వచ్ఛంద సంస్థ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు వైద్య పరమైన సేవలలో సహకరించేందుకు ముందుకు వచ్చింది, ఈ విషయమై సోమవారం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సంబంధిత జిల్లా అధికారులు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా నైస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాఖీ మాట్లాడుతూ ఇప్పటివరకు వారు పనిచేసిన నాగర్ కర్నూల్ జిల్లా అప్పాపూర్, రాంపూర్ చెంచుపేట లతోపాటు, 5 రాష్ట్రాలలో గిరిజనుల ఆరోగ్యానికై పనిచేసిన అనుభవాలను వివరించారు. చెంచులు గిరిజనులకు అవసరమైన వైద్య సహాయాలను గుర్తించి వారికి అందించడంలో తమ సంస్థ ప్రత్యేక కృషి చేస్తున్నట్లు



వెల్లడించారు. చెంచుపెంటల్లో మౌలిక సదుపాయాల లేమితో వివిధ రకాల ఆరోగ్య సమస్యలు వచ్చేందుకు అవకాశం ఉందని, తాగునీరు, శానిటేషన్ వంటి సమస్యలతో పాటు, ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వృద్ధులు అందరికీ సరైన వైద్య సదుపాయంతో పాటు, ఇతర సౌకర్యాల విషయంలో తాము సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు, అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా అవసరమైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ ఇంకా కొన్నిచోట్ల కొన్ని సేవలలో ఇబ్బందులు ఉండవచ్చని, అలాంటివాటి గుర్తించి ఆ విభాగంలో పనిచేసేందుకు ముందుకు రావాల్సిందిగా నైస్ సంస్థ ప్రతినిధులతో కోరారు. గిరిజనుల ఆరోగ్యానికి సంబంధించిన లోపాలను గుర్తించేందుకు గాను నైస్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషమని తెలిపారు. నైస్ సంస్థ తన సేవ లందించేందుకు గాను ముందుగా చందంపేట మండలాన్ని పైలట్ మండలం గా తీసుకొని అక్కడ సమస్యలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ చెప్పారు. దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ ఓ, మిర్యాలగూడ ఇన్చార్జి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవిని నోడల్ అధికారిగా నియమించడం జరుగు తుందని, డిటిడిఓ, చత్రు నాయక్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ లను సమన్వయ సమస్యల పరిష్కారానికి అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పెద్దవూర స్పెషల్ ఆఫీసర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ రవి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, రిచ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రష్మీ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, నందికొండ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రి వివరాలను, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు తదితర వివరాలను డి సి హెచ్ డాక్టర్ మాతృ నాయక్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.

## నేరాలు-దారుణాలు

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి

*చింతపల్లి ఆగస్టు 11ప్రభాత వార్త :*



మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మదనాపురం గ్రామ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారంపాలెం తండా గ్రామానికి చెందిన సపావత్ రమేష్ (40)మద్యానికి బానిసై నిత్యం తాగుతూ ఉంటాడని, రాత్రి తండా కు వచ్చే దారిలో మదనపురం గ్రామ సమీపంలో రోడ్డు ప్రక్కన మృతి చెంది ఉన్నాట్టు తెలిపారు. శరీరం డీ హైడ్రేషన్కు గురై మృతి చెంది ఉంటాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ముత్యాల రామూర్తి తెలిపారు.

## పాడి గేదె మృతి

*తిరుమలగిరి ఆగస్టు 11 ప్రభాతవార్త*



విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు సుమారు 80 వేల రూపాయల విలువైన పా డి గేదె మృతి చెందిన సంఘటన సోమవారం నాడు తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో జరిగింది ఈ సంఘటనకు సంబంధించి రైతు మేడే మదార్ తెలిపిన వివరాల ప్రకారం తమ వ్యవసాయ బావి వద్ద విద్యుత్ అధికారుల నిరక్ష్య మూలంగా ఆదివారం రాత్రి విద్యుత్ తీగ తెగిపోవడంతో తీగ కువిద్యుత్ రావడం వల్ల మేతమేయడానికి వెళ్లిన పాడి గేదె విద్యుత్ షాక్ గురై మృతి చెందిందని రైతు తెలిపారు ఈ విషయమై విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు, గేదె మృతి చెందిన అనంతరం అధికారులు నామాత్రంగా వచ్చి చూసి వెళ్లారు తప్ప విద్యుత్ తీగను తొలగించలేదని ఆయన చెప్పారు సంబంధితధికారులు తమకు న్యాయం చేసి విద్యుత్ అధికారులపై చర్య తీసుకోవాలని కోరారు.

# సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ఉధృతి

ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్ల ద్వారా, **32108**,వేల క్యూసెక్కులు నీరు విడుదల

ఇన్ ఫ్లో **65800**,క్యూసెక్కులు, ఔట్ఫ్లో**76252**,క్యూసెక్కులు విడుదలవుతుంది

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు॥** నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతుంది, సోమవారం సాయంత్రానికి ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్ల ద్వారా 32108, నీటిని విడదాలచేస్తున్నారు, ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 65800, క్యూసెక్కుల నీరు కొనసాగుతుండగా, ఔట్ఫ్లో 76252, క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి నీరు దిగువకు విడుదలవుతుందిప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, సోమవారం సాయంత్రానికి నీటిమట్టం 589.30 అడుగులు కొనసాగుతుంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు



కాగా ప్రస్తుతం 309.9534, టీఎంసీలుగా ఉంది, సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 7086, క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 6173, క్యూసెక్కులు, మెయిన్ పవర్ హౌస్ ద్వారా 28785, క్యూసెక్కులుఎస్ఎల్బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు, ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు ప్రాజెక్టు డైరెక్టుగా 60893, క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

## రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

*పెద్దవూర,ఆగస్టు 11 ప్రభాతవార*

గత జూన్ 5 వరకు కొత్తగా పాస్ బుక్ వచ్చిన రైతులందరు రైతు భీమా కోసం ఈ నెల 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఏ వో సందీప్ కుమార్ తెలిపారు .18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకు వయస్సు ఉన్న రైతులందరు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లతో పూర్తి చేసిన దరఖాస్తులను వ్యవసాయం విస్తరణాధికారులకు ఈ నెల 13 వ తేదీ వరకు అందజేయాలనీ కోరారు.

## చేనేత కార్మికుల సమస్యల సాధన కోసం కృషి

ఎమ్మెల్సీ సత్యం



**చింతపల్లి ఆగస్టు ॥ప్రభాతవార్త :** చేనేత కార్మిక సంఘ సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ద్వితీయ మహాసభ సందర్భంగా సోమవారం చింతపల్లి మండలంలోని వెంకటేశ్వర్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఆయన హాజరై మాట్లాడుతూ... చేనేత భరోసా పథకానికి 10 వర్సులు ఉత్పత్తి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేనేత కార్మిక చేసిన ఘనత అమోఘం అన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి జియో ట్యాగ్ చేసి సబ్సిడీ పథకంపై సంక్షేమ పథకాలు అందించాలన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే వుజ్జిని యాదగిరిరావు, చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు తాటిపాముల వెంకట్ రాములు, కార్యవర్గ సభ్యులు చేపూరి ధనంజయ, చేపూరి వెంకటయ్య, జ్యోతిబాస్, రావి రారా శ్రీను, కర్నాటి గణేశ, గుర్రం చంద్రమోళి, మన్న దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## మాల అమరవీరులకు ఘనంగా నివాళులు

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 11:*




మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఆదేశాల మేరకు అనుముల మండల మాల మహానాడు ఆధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీలో మాల అమరవీరులకు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల అమరులు పానంగి శేషయ్య, గోపతోటి నారాయణ, రెడ్డి సత్యనారాయణ లకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంగాల బిక్షం, గండమల్ల జానయ్య, సాగర్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ రువ్వ వెంకటేశ్వర్లు, పెద్దవూర మండల అధ్యక్షులు మద్దూరు శీను, ముఖ్య నాయకులు రువ్వ అనంత రాములు, జంగాల వెంకట రాములు, మద్దెల డేవిడ్, మోటమర్రి సురేందర్, రువ్వ వినో ద్ కుమార్, గండమల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆహార భద్రత కార్డుల పంపిణీ

*హాలియా, ప్రభాత వార్త, ఆగస్టు 11:*

హాలియా మున్సిపాలిటీలోని శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో మంగళవారం ఉదయం 11 గంటలకు ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు ॥** నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త యాద వెంకన్న సునీత దంపతులు నూతన గృహప్రవేశం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉషయ్య పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జేరిపోతుల భరత్, పుల్లల అచ్చాలు, యానాల రాంరెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, వేముల సత్తయ్య, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, మెడబోయిన శ్రీనివాస్, జాల సైదులు, బిళ్ళ కంటి శ్రీకాంత్, పసునూరి శ్రీనివాస్, దోసపాటి విష్ణు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి బీసీలకు వ్యతిరేకం

కోదాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త

:కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు . బీసీలకు 42 శాతం రిజర్వేషలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోదాడ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డి టి దుగ్యాల సతీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ తన మూల సిద్ధాంతంలోనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని, రాజ్యాంగబద్ధంగా సంక్రమించాల్సి న రిజర్వేషన్లను మోడీ సర్కార్ అడ్డుకుంటుందని విమర్శించారు. తెలంగాణ పట్ల మోడీ సర్కార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడం ద్వారా స్థానిక సంస్థలతోపాటు విద్యా, ఉద్యోగాల్లో, ఉపాధిలో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేంత వరకు ఐక్య ఉద్యమాలు చేస్తామని, పోరాటాల ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని , అందుకు



పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జుట్టుకొండ బసవయ్య, బత్తుల ఉపేందర్ , కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు , ఎస్కె సైదా, దేవర వెంకటరెడ్డి, మన్యం వెంకటయ్య, దాసరి శీను, ఎస్.కె రహిమాన్, మరియన్న, జంగాపల్లి సాయి, రాముడు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధత కల్పించాలని నిరసన

నడిగూడెం, ఆగస్టు 11, ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్ చట్టబద్ధతకై ఢిల్లీకి అ ఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించటంలో బిజెపి ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని పోరాటం తోనే చట్టబద్ధత వస్తుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో ,విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత కై రాష్ట్ర ప్రభుత్వం ఒంటరిగా కాకుండా అఖిలపక్ష పార్టీలతో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో వివిధ రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు బీసీ సంఘాలు మేధావులు కవులు కళాకారులు విద్యార్థులు పాల్గొని రిజర్వేషన్ల చట్టబద్ధతకై ఉద్యమించాలని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆర్డినెన్స్ తీసుకురాటం స్వాగతిస్తున్నామని ఆ రిజర్వేషన్లకు చట్టబద్ధతకై జరిగే పోరాటంలో అన్ని పక్షాల మద్దతును కూడగట్టాలని అన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ అనేక మాయమాటలు చెప్పి బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ బీసీ వాళ్ల చాయ్ వాలా అని చెప్పుకుంటూ బీసీలను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధతకై తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం ద్వారా 42 శాతం రిజర్వేషన్లకు పూర్తిగా చట్టబద్ధత కల్పించబడుతుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం




బీసీలు రిజర్వేషన్లు సాధించాలంటే పోరాటం మార్గం తప్ప మరో ఆయుధం లేదని ఆయన అన్నారు. బీసీలలో ముస్లింలు ఉన్నారనే సాకుతో బిజెపి మతోన్మాద ప్రభుత్వం మతాల మధ్య విభజన సృష్టించి రిజర్వేషన్ల చట్టబద్ధతకు మోకాల అడ్డుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఏనుగుల వీరాంజనేయులు, ఎస్కె లతీఫ్ బాబు, మల్లెల ఎంకన్న, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, కేశగాని భద్రయ్య, బీరవెల్లి సీతారాం రెడ్డి, సతీష్ రెడ్డి, బొల్లి ఎంకన్న, కొండూరు కృష్ణ,ఎంకన్న, స్వాముల నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

నడిగూడెం, ఆగస్టు 11, ప్రభాతవార్త :



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళా శాలలో సోమ వారము త్రిపుర వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వ ర్యంలో నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, హెల్త్ సూపర్వైజర్ చంద్రశేఖర్ రాజు బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ టాబ్లెట్లు వేసుకుంటే నులిపురుగులను నివారించి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు బాల బాలికలు ఈ మాత్రలను వేసుకోవాలని సూచించారు. ఈ టాబ్లెట్ల ఉపయోగాన్ని తెలియజేశారు.

## విద్యార్థుల ర్యాలీ

నడిగూడెం, ఆగస్టు 11, ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సోమవారంఅవగాహన ర్యాలీ నిర్వహించారు.నడిగూడెం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు అంగన్వాడి సెంటర్లలో 119 సంవత్సరంలో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిబా బాలికల విద్య నిలయం, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడి సెంటర్స్, సాయి పబ్లిక్ స్కూల్, విజన్ పబ్లిక్ స్కూల్, ఎస్వీఆర్ టెక్నో స్కూల్ లలో ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ,పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎంలు సుజాత, రాధ, ఆశాలు శ్రీ లక్ష్మి, లక్ష్మి, సైదమ్మ, సునీత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నడిగూడెం, ఆగస్టు 11, ప్రభాతవార్త:



రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గోదామును సోమవారము ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. రైతులు గోదాములను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల రైతులకు ఈ గోదాంలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల నుండి రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందజేయడంతో పాటు ఎరువులు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. పిఎసిఎస్ లు రైతులకు మంచి సేవలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. కోదాడకు జవహర్ నవోదయ రావడము హర్షించదగ్గ విషయమని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషి ఎంతగానో ఉందన్నారు. కోదాడ ప్రాంత విద్యార్థులకు ఈ నవోదయ పాఠశాల ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పార్టీలకు అతీతంగా నిధులు అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, నడిగూడెం తాసిల్దార్ సరిత, ఎంపీడీవో మల్సూర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, రామచంద్రపురం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్, కాంగ్రెస్ నాయకులు పందిరి వెంకట్ రెడ్డి, మొక్క బిక్షపతి, బాణాల నాగరాజు, గడ్డం మల్లేష్ యాదవ్, దేవబత్తిని రమేష్ ప్రసాద్, మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలతో మానసిక ఉల్లాసం.



. కోదాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త:

క్రీడా పోటీలు మానసిక ఉల్లాసం కల్గిస్తాయని సీనియర్ సివిల్ జడ్జి సురేష్అన్నారు. సోమవారం నాడు స్థానిక కోర్టు ఆవరణలో ఆగస్టు 15న సందర్భంగా న్యాయవాదుల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తి పని ఒత్తిడి లో ఉంటారని వారికి చెస్,క్యారమ్స్, షటిల్ లాంటి ఆటలు వారికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. న్యాయవాదులు ఆటలు ద్వారా తమ ఒత్తిడి తగ్గించుకోవాలని,ఆటలు మానసిక,శారీరక దృఢత్వంకు,ఐక్యతకు దోహదం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి,కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, గేమ్స్ కార్యదర్శి బండారు రమేష్ బాబు,సీనియర్ న్యాయవాదులు వై. సుధాకర్ రెడ్డి,మేకల వెంకట్రావు, తమ్మినేని హనుమంతరావు,రంజాన్ పాషా,సాధు శరత్ బాబు,సిలివేరు వెంకటేశ్వర్లు,యశ్వంత్, ఈదుల.కృష్ణయ్య,కోడూరు వెంకటేశ్వర్లు, గోవర్ధన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

కోదాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త:

మండల పరిధిలో కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొంది ఇప్పటి వరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు ఈనెల 13 లోపు దరఖాస్తులు అందజేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పాలెం రజని సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. మండలంలో కొత్తగా జూన్ 5వ తేదీ వరకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పొందిన రైతులు దరఖాస్తులు చేసుకోవలన్నారు .పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, జిరాక్సులతో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. 1966 నుండి 2007 మధ్యలో జన్మించిన రైతులు రైతు బీమాకు అర్హులని తెలిపారు .

## అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

కోదాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నెమలిపురి గ్రామంలోనీ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల



నందు సోమవారం డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ జయ మనోహరి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో,జూనియర్ కాలేజ్ లోని 1 నుండీ 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండ జోల్ 400 మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తీ గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మల విసర్జన వెళ్లి వచ్చిన తరువాత, భోజనం చేసే సమయంలో చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, మట్టిలో ఆడేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలని, శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల బారిన పడినట్లైతే రక్త హీనత,తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. ఈ ఆల్బెండ జోల్ 400 మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1 నుండి 2 సంవత్సరాల వయస్సు వారు సగం మాత్ర,2 నుండి 19 సంవత్సరాల పిల్లలు పూర్తి మాత్రలు తిసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, హెచ్యుఓ ఉపేందర్, సిహెచ్ఓ సుమిత్ర, ఇన్చార్జి ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి , యాతాకుల మధుబాబు ,మీనా కుమారి, వినోద్, టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసమే మన విజయానికి మూలం..




ఆలేరు ఆగస్టు 11 ప్రభాతవార్త

మన ఆత్మవిశ్వాసమే మన విజయానికి మూలమని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు పూజ్య స్వామి బోధమయానందజీ మహారాజ్ అన్నారు. సోమవారం ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివేకానంద ఎన్నో కష్టాలను అధిగమించి అమెరికా వెళ్లి అక్కడ విశ్వమత మహా సమ్మేళనంలో పాల్గొని తన అమూల్యమైన సందేశాన్నిచ్చి ప్రపంచం తన పాదాల చెంత మోకరిల్లే విధంగా చేసాడని ఆయన అన్నారు. విద్యార్థులు వివేకానంద స్ఫూర్తితో జీవితాన్ని మలుచుకుని ఉత్తమ విద్యార్థులుగా, ఉత్తమ పౌరులుగా ఎదగాలని స్వామీజీ ఆకాంక్షించారు. దేశభక్తి కలిగి జీవించాలని ఉద్బోధించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను వివేకానంద చూపిన మార్గంలో నడిపించాలని సూచించారు. తాను జీవించిన అతి కొద్ది కాలంలోనే వేయి సంవత్సరాల వరకు చైతన్యాన్ని నింపేలా జ్ఞానాన్ని అందించారని తెలిపారు. మహాత్మాగాంధీ లాంటి దేశభక్తులు సైతం వివేకానంద స్ఫూర్తిని పొందారని చెప్పారు. విద్యాలయంలో ఆవిష్కరించబడిన ఆయన విగ్రహాన్ని ప్రతిరోజు దర్శించుకొని విద్యార్థులు మంచి ఫలితాలను సాధించవచ్చని అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రాంత స్వావలంబి భారత్ అభియాన్ కన్వీనర్ జి. రమేష్ గౌడ్ మాట్లాడుతూ. విద్యార్థులు వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేష్, బొడ్డు రమేష్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెసగందుల కవిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, వి.స్వాతి, ఎం. మౌనిక, ఆర్. పద్మలత పూర్వ విద్యార్థులు సుంకరి సృజన్, పత్తి ఆదర్శ్ , డా. పోరెడ్డి రంగయ్య, చింతకింది మురళి, దూడల వెంకటేష్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా సీఎం సహాయ నిధి: ఎమ్మెల్యే



అనంతగిరి ఆగస్టు 11 ప్రభాత వార్త :

పేదల పాలిట వరం సీఎం సహాయ నిధి దోహం పడుతుందని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల్లో మండలానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు రూ.12,12,500 ల సీఎం సహాయ నిధ చెక్కులను మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్యం భారంగా మారిన పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని అన్నారు.వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాది కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కొనతం శ్రీనివాస్ రెడ్డి,బానోత్ బాబు నాయక్,ఈదుల కృష్ణయ్య,రాఘవరెడ్డి,కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

కోదాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త



:గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ఉపాధి హామీ నిధులు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, రెడ్లకుంట గ్రామంలో దాత గంగవరపు లక్ష్మణరావు స్థలంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కోటి 11 లక్షల 76 వేల రూపాయలు. 312 చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మండల పార్టీ అధ్యక్షులు తూమటి వరప్రసాద్ రెడ్డి, గంగవరపు లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, కనగల నాగేశ్వరావు, అమర్నేని వెంకటేశ్వరరావు, మదన్, మల్లెల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ లిక్కీ గురవమ్మ , పులిసులోచన రావు , ఉపేందర్,నందుల నరసింహశాస్త్రి, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మునగాల లో అస్తవ్యస్త పారిశుధ్యం పై కలెక్టర్ కు ఫిర్యాదు

మునగాల ఆగస్టు 11 ప్రభాతవార్త

మునగాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గణపవరం క్రాస్ రోడ్డు వరకు సర్వీస్ రోడ్డు పక్క ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని వ్యర్థాలు పోస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆక్రమణదారులు స్థలాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా ఆక్రమణ స్థలంలో పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెంచుతూ రాళ్లు వేసి మట్టి పోసుకోవడం తో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గణపవరం రోడ్డులోని అండర్పాస్ బ్రిడ్జి , పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న రాము మీసేవ ఎదురుగా గ్రామానికి చెందిన వ్యక్తి కంపచెట్లు చెత్తకుప్పలు పోయడం వల్ల అటు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ వద్దా మంచినీళ్లు తీసుకుపోయే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సర్వీసు రోడ్డుపై ఉన్న కంప చెట్లు దాంతో పాటు చెత్తను వేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసినప్పటికీ అట్టి కంపచెట్లను చెత్తను తొలగించకపోవడం సంబంధిత మండల పంచాయతీ ఆఫీసర్లు, స్థానిక పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. ఆగస్టు 11 ప్రభాతవార్త:

మట్టపల్లి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నృసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు.

## నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

గరిడేపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బండ కవిత కోరారు. గరిడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. పిల్లల్లో నులిపురుగుల నిర్మల కోసం చేపడుతున్న కార్యక్రమానికి వైద్య ఆరోగ్య సిబ్బందికి అందరు సహకరించాలని కోరారు. డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ఏడాది వయసు నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగులను నిర్మూలించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మాత్రల వలన పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించవచ్చని, రక్తహీనతను, అలసటను తగ్గించవచ్చు అని తెలిపారు. ఈ మాత్రలు అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆరోగ్య కేంద్రాలలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 2,418 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, మండల విద్యాధికారి చత్రు నాయక్, ఎంపీఓ ఇబ్రహీం, హెల్త్ సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్, వెంకటరమణ, సురేష్, కవిత, అంజలి, ఉమా, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై వినూత్న ప్రచారం

నడిగూడెం, ఆగస్టు 11, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రామాపురం, ఎక్లాస్ఖాన్ పేట, తెల్లబల్లి గ్రామాలలో సోమవారం నడిగూడెంకు చెందిన సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) ప్రకృతి వ్యవసాయం పై వినూత్న ప్రచారం నిర్వహించారు. వరినాట్లు పెట్టే రైతుల వద్దకు వెళ్లి ఒక పెద్ద మడి , ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం పై వివిధ జెండాలను ప్రదర్శించి నినాదాలతో రైతులకు అవగాహన కల్పించారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమని, మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చిలుకూరు ఆగస్టు 11 ప్రభాతవార్త



చిలుకూరు మండలానికి చెందిన 49 మంది లబ్ధిదారులకు 16,60000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండు చెక్కులను కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఒక వరం లాంటిదని ప్రతి ఒక్క లబ్ధిదారులు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు. చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్. కె సొందుమియా. పొందూరి రమేష్. దొంతగాని నరసింహారావు. కొండ నరేష్. మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.10 వేలు బహుకరణ

చిలుకూరు ఆగస్టు 11 ప్రభాతవార్త



చిలుకూరు మండలంలోని బేతవోలు జడ్పీహెచ్ఎస్ లో 9వ పదోవ తరగతిలో ప్రతిభ చూపిన పదిమంది విద్యార్థులకు ఉల్లాస్ ట్రస్టు ద్వారా గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ ఉప్పల శ్రీనివాసరావు కెమిస్ట్రీ లెక్చరల్ ఉప్పల నరసింహారావు లు సోమవారం స్కూల్లో పదివేల రూపాయలు బహుకరణ చేశారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాగి గురువయ్య మాట్లాడుతూ విద్యార్థులకు పదివేల రూపాయలు బహుకరించడం ఎంతో అభినందనీయమని దాతల సౌజన్యంతో విద్యార్థులు పురోభివృద్ధి సాధించాలని అన్నారు. దాతలను పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చందా శ్రీనివాసరావు. కవిత. వీరబాబు. వెంకన్న. ఉపేందర్. కల్పన. కృష్ణ. వెంకటేశ్వర్లు. నరసింహారావు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని వినతి

నడిగూడెం, ఆగస్టు 11, ప్రభాతవార్త:

మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ లో అవుట్సోర్సింగ్ ఏజెన్సీ కింద ముగ్గురు పని చేస్తున్నారు.పెండింగ్ వేతనాలు ఏజెన్సీ రెన్యువల్ నిమిత్తం సోమవారం సూర్యాపేట కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్కు విన్నవించారు. జిల్లాలో 9 మోడల్ స్కూల్స్ లో 36 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారు. వీరికి ఐదు నెల లుగా జీతాలు రాక చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. సకాలంలో జీతాలు వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ను కోరారు. నెలవారీగా వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లాలోని 9 మోడల్ స్కూల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మందులు పంపిణీ

మునగాల ఆగస్టు 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో నులిపురుగు మందులను విద్యార్థులకు అందించారు. డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాలలో పిల్లలకు ఆల్బెండజోల్ మందులు వేసి నులిపురుగు నివారించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యవం తమైన జీవితానికి నులిపురుగుల నివారణ ముఖ్యం అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగు మందులను అందిస్తున్నట్లు చెప్పారు .ఈ కార్యక్రమంలో సునీత, జ్యోతి పాల్గొన్నారు.

## అసమ్మతిని విడనాడి...మునుగోడు అభివృద్ధి చెయ్యండి: చలమల కృష్ణారెడ్డి

*మర్రిగూడ,11ఆగస్టు,ప్రభాతవార్త:*

అసమ్మతిని విడనాడి మునుగోడు అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి అన్నారు.సోమవారం మర్రిగూడ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంనుండి ప్రత్యేక నిధులను సమకూర్చడంలో కృషి చేయాలని ఆయన కోరారు.ఇటీవల తన మంత్రి పదవికోసం మునుగోడు ఉప ఎన్నికలు తెప్పిస్తాననడం,రాజీనామా చేస్తా అని కాంగ్రెస్ సర్కార్‌పై బెదిరింపులకు మాత్రమేనని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను ప్రభుత్వం ఒకటొక్కటిగా అమలుచేస్తుందని చెప్పారు.అదేవిదంగా మునుగోడు ప్రజలకుగానీ,చర్లగూడెం ప్రాజెక్టు ముంపు బాధితులకు ఇచ్చిన హామీలను కూడా ఎమ్మెల్యే అమలు చేసేందుకు కృషి చేయాలిగానీ



మంత్రి పదవికోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేయడం మానుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు.మునుగోడులో బెల్టుషాపులను మూసివేయాలని పోలీసులచేత ప్రతిగ్రామంలోని బెల్టుషాపు యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం సబబుకాదన్నారు.మునుగోడులో రెండు 2009సంవత్సరంనుండి ఓటర్లకు మందు,పైసలు ఎరగామార్చి ప్రజలను బానిస చేసింది ఎవరు... గుర్తు చేసుకోవాలని ప్రశ్నించారు.ఉపఎన్నికల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ అభివృద్ధికోసం 176కోట్లు విడుదలచేసిన నిధులు ఇప్పటికీ నియోజకవర్గంలో పనులు ఆ నిధులతోటే సాగుతున్నాయని ఆయన తెలిపారు.మునుగోడు నియోజకవర్గ ప్రజలకు తాను అభివృద్ధిచేసింది ఏమాత్రంలేదని,గత ఉపఎన్నిక 18వేల కాంట్రాక్ట్ నిధులకోసమే బిజెపిలో చేరిన విషయాన్ని చలమల కృష్ణారెడ్డి గుర్తు చేశారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శించడం ప్రతిపక్షమా... పాలకపక్షమా.... అనే విదంగా విస్మయపరిచేవిదంగా మంత్రిపదవికోసం బ్లాక్‌మెయిల్ చేయడం మానుకొని నియోజకవర్గ అభివృద్ధికోసం పాటుపడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెండు నరసింహారెడ్డి,వెన్నమనేని సుధాకర్‌రావు,రంగారెడ్డి, నరసింహ,మాధగోని కృష్ణయ్య,బండి అనంతం, శ్రీనునాయక్, ఖదీర్,జీవన్,ఎండి ఇబ్రహీం, యాదయ్య,కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గంలోని ఆయా మండలాల సీనియర్ నాయకులు కార్యకర్తలు.తదితరులు పాల్గొన్నారు.

## కజిబివి హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

### ..అందుబాటులోలేని ఎస్ఓ...ఫోన్‌ద్వారా మందలించిన రాజగోపాల్‌రెడ్డి

*చండూరు,11ఆగస్టు,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలోగల కస్తూరిబా బాలికల పాఠశాలను సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకోసం వండిన ఆహారాన్ని పరిశీలించి,వంటలను రుచి చూసి ఆహార నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినా కూడా నాణ్యత పెరగలేదని,ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యమన్నారు.హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్యకు వండిన ఆహారానికి పొంతనలేదన్నారు. వండిన భోజనం ఇంతమందికి ఎలా సరిపోతుందని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుబాటులో లేని ఎస్ఓపట్ల మండిపడ్డారు.ఎస్ఓ నిర్లక్ష్యంపై చరవాణిలో మందలించారు. డార్మెటరీ హాల్స్,తరగతి



గదులు,వంటగది, పాఠశాలను, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వేడినీటి సదుపాయం,బెడ్స్ పరుపులు, బ్లాంకెట్స్,ఆటస్థలం, బాత్‌రూమ్స్ ,టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని విద్యార్థినిలు ఎమ్మెల్యేను కోరారు.మౌలిక సదుపాయాల కల్పనతోపాటు,విద్యార్థినిలు కోరిన అంశాలను కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఆయన వెంట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి



ఓంకారం,జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు డా.కోడి శ్రీనివాసులు,కోడి గిరిబాబు,దోటి వెంకటేష్‌యాదవ్, పల్లె వెంకన్నగౌడ్,పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం,మార్కెట్ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి,బొమ్మరబోయిన సైదులు,ఇరిగి రాజు,గండూరి జనార్ధన్,మార్కెట్‌కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,మోగుదల దశరథ,కల్లెట్ల మారయ్య,ఇరిగి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్‌బిల్లును అడ్డుకున్న బిజెపికి పుట్టగతులు ఉండవు...: ఎమ్మెల్సీ సత్యం

*మర్రిగూడ,11ఆగస్టు,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును అన్ని రాజకీయపార్టీలు సమర్థించాయని,ముస్లిం పేరుతో బిజెపి ఈ బిల్లును అడ్డుకోవడం బిసిలకు తీవ్రమైన ద్రోహం చేస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.సోమవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనేక రాష్ట్రాలలో బిజెపి ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇస్తున్న నేపథ్యంలో తెలంగాణరాష్ట్రంలో బిసి పేరుతో అడ్డుకోవడం సరైందికాదన్నారు. తరతరాలుగా రాజకీయంగా,విద్యా,ఉద్యోగపరంగా



బిసిలునష్టపోతారని,అత్యధిక జనాభాగల బిసిలు ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని,ఈ రాష్ట్రంలో బండి సంజయ్,కిషన్‌రెడ్డిలు బిసిలకు,ఎస్సీలకు, ఎస్టీలకు బిజెపి పార్టీ ఈ42శాతం బిసి రిజర్వేషన్‌లను ఎత్తివేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు.ఇదేవిదంగా ప్రవర్తిస్తే బిసి,ఎస్టీ,ఎస్సీలు గ్రామాలలో వారిని అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ఎలాంటి షరతులు లేకుండా బిల్లులు ఇవ్వాలని అన్నారు.గ్రామాల్లో లబ్దిదారులు ఇంకా లబ్దిదారులుగానే ఉన్నారని,వారికి కూడా ఇండ్లు మంజూరు చేయాలని,ఇసుక అందుబాటులో ఉండేవిదంగా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల భిక్షంరెడ్డి,కార్యవర్గ సభ్యులు ఎరుకుల నిరంజన్,ఆకుల రఘుమయ్య,జక్కల అంజయ్య,లపంగి రవి,మాదగోని నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ సునీల్ కుటుంబానికి రూ.10 వేల అందజేత

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ వల్లపుదాసు సునీల్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబానికి ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్లు కలిసి రూ.10 వేలు నగదు, 50 కేజీల బియ్యాన్ని భార్య జేష్మకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి మాట్లాడుతూ ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ సూచనల మేరకు తోటి డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవడానికి యూనియన్ అనుబంధ సభ్యులు



కొంత మొత్తం జమ చేసి రూ.10 వేలు, 50 కేజీల బియ్యం అందించామని, వారి కుటుంబానికి యూనియన్ అండదండలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు,లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు కేశరాజు గోపి, జక్కుల కృష్ణ,చడపంగు సాయి,లతీఫ్,జహంగీర్,రాజశేఖర్, సోను,వినయ్, నరేష్, రఫీ, ఇతర డ్రైవర్లు పాల్గొన్నారు.




## యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన కర్నాటి

*గట్టుప్పల్,11ఆగస్టు,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ బిఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు భీమగాని యాదయ్య దశదిన కర్మ కార్యక్రమంలో చండూరు మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా దివంగతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బండారు చంద్రయ్య, కర్నాటి అబ్బయ్యమాదగాని వెంకటేశం,భీమగాని అంజయ్య,బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## చండూరులో దోమల జోరు...ప్రజలు ఆందోళనతో బేజారు..

*చండూరు,11ఆగస్టు,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలో ఇటీవల దోమల జోరు పెరిగి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.వర్షాకాలం మొదలైన తరువాత వీధులు,కాల్వలు డ్రైనేజీనీటితో నిండిపోవడంవల్ల దోమలకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది.ఉదయం,మధ్యాహ్న సమయంలో కూడా దోమలు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయి.సాయంత్రం 6గంటల తరువాత ఇళ్ల బయట నిలబడటం కష్టమైపోతుంది.ముఖ్యంగా పిల్లలు, వృధ్ధులు మలేరియా, డెంగీ,చికెన్‌గున్యా వంటి వ్యాధులతో వణికిపోతున్నారు.

### దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి

*....డాక్టర్ నాగిళ్ల నరసింహ (పట్టణ ఆర్‌ఎంపి వైద్యుడు)*



మున్సిపాలిటీలో విపరీతంగా పెరిగిన దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి,దోమలు వృద్ధి చెందకుండా చూడాలి.దోమలవల్ల విష జ్వరాలు వస్తాయని భయంగా ఉంది.అధికారులు వెంటనే ఫాగింగ్ చెపట్టాలి

### దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం...

*...ఎల్.మల్లేశం,చండూరు మున్సిపల్ కమీషనర్*



దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం,గత 20రోజులనుండి చండూరు మున్సిపల్ పరిధిలోగల 10 వార్డులోగల డ్రైనేజీలలో చెత్తను తొలగించి,బ్లీచింగ్ పౌడర్‌ను సిబ్బందితో చల్లిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం తెలిపారు.గతంలోని ఫాగింగ్ మిషన్లు పని చేయకపోవడంతో కొత్త మిషన్లు తీసుకోవడంజరిగిందని,అతి త్వరలో ఫాగింగ్ చేసేటట్లు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమలకు ఆవాసాలుగా ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## లక్ష్మమ్మ కుటుంబానికి రమేష్ ఆర్థిక సహాయం

*గట్టుప్పల్,11ఆగస్టు,ప్రభాతవార్త:*



వెల్మకన్నె గ్రామానికి చెందిన దొడ్డి లక్ష్మమ్మ మరణించిన విషయం తెలుసుకొని వకాంగ్రెస్‌పార్టీ గట్టుప్పల మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్ సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఎస్టి కాలనీకి సిసి రోడ్లు వేయండి సార్లు మీకు వందనాలు

### కేతేపల్లి అన్ని వార్డులో సీసీ రోడ్లు వేశారు మా వార్డు లో సీసీ రోడ్డు వేయటం మరిచారు..!!

### ఎరుకల కాలనీ వాసుల ఆవేదన....!!



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు॥** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం 12వ వార్డు ఎస్టీ కాలనీ 2018 సంవత్సరంలో సిసి రోడ్డు సాంక్షన్ అయ్యింది, సగం రోడ్డు వేసి సగం సీసీ రోడ్డు ఆపివేసినారు, కాలనీకి చెందిన అలుగుబెల్లి వరమ్మ తమ సొంత ఖర్చులతో మురికి కాల్వకు సంబంధించి చెట్లు పెరగడంతో వాటిని తొలగించడానికి పదివేల రూపాయలు ఖర్చు పెట్టుకున్నారు, మురిక్కాలకు సంబంధించిన చెట్లను తొలగించుకోండి, మీరే మట్టి పోయించుకొని సాపు చేయించుకోండి అని అధికారులు చెప్పారు. అనంతరం మేము అధికారులకు నాయకులకు చెప్పిన కూడా పట్టించుకోవడం లేదు, మా కాలనీ వాళ్లు అందరం కలిసి మురికి కాలువను శుభ్రం చేసుకున్నాము, త్రాగునీటి సమస్య కూడా ఇబ్బందిగా ఉంది, మా కాలనీలో ఈగలు దోమలతో దుర్వాసన రావడంతో వ్యాపారస్తులు ఎవరు రావడం లేదు, ఈగలతో దోమలతో విష జ్వరాలు వస్తున్నాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది శానిటేషన్ కూడా చేయడం లేదు, మా కాలనీకి వ్యాపారస్తులు రావాలంటే భయ పడు తున్నారు, మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు చూసీ చూడనట్టుగా వివరిస్తున్నారు, మాకాలనీ ఎరుకల కాలనీ అని పేరు ఉంది అందుకే చిన్న చూపుగా చూస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి మా కాలనీకి సీసీ రోడ్లు, డ్రైనేజీ మురికి కాలువలు వేయాలని అధికారులందరికీ ఎరుకల కాలనీ తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నాము, కాలనీ వాళ్లు తమ గోడుని వార్తాపత్రిక ద్వారా తెలియజేస్తున్నాము. ఇప్పటికైనా అధికారులు, నాయకులు, స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుచున్నాము.

## పంట నష్ట పరిహారం చెల్లించాలంటూ రైతుల వినతి

*కట్టంగూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త,*

నిర్దిష్ట హెచ్చరిక లేకుండా నీటిని వదలడం వలన తమ పంట పొలాలు పూర్తిగా నీటి మునిగి పోయాయని, పంటభూములు ముంపునకు గురై పంట నష్టం జరిగినందున వీటిపారుదల శాఖ ద్వార సర్వే నిర్వహించి పంట నష్టపరిహారం మంజూరు చేయాలను కోరుతూ సోమవారం మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు పెంటమల్ల అంజయ్య, సల్వాది పాపయ్య, పెంటమల్ల లక్ష్మయ్య, గంట నర్సయ్య, గంట మల్లయ్యలు మాట్లాడుతూ తాము ఈదులూరు గ్రామానికి చెందిన రైతులమని, తమ భూమి సర్వే నెంబర్ 423, 424, నందు కలిగిన మాకు నాలుగు ఎకరాల పంట పొలాలు ఎర్రకుంట నుండి రావికుంటకు వెళ్ళే కాలువలో నిర్దిష్ట ముందస్తు హెచ్చరిక లేకుండా నీటిని వదలడం మూలంగా మా భూములు పూర్తిగా మునిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం స్థానిక రైతులకు తెలియపర్చకుండానే, స్థానికంగా ఉన్న వారు వెళ్ళి గ్రామ పెద్ద చెరువు తూము తలుపులు తెరిసిన మూలంగా ఎర్రకుంట పూర్తిగా నిండిపోయినదని, అక్రమంగా రాత్రి సమయంలో నీళ్ళు వదలడంతో ఎర్రకుంట నుండి రావికుంట వరకు తీసిన కాలువ అసంపూర్తిగా తీయడము వలన తమ పంట పొలాలన్ని రాత్రికి రాత్రే మునిగిపోయాయని వెల్లడించారు. దీనిపై స్థానిక నీటిపారుదల శాఖ వారిని



అడుగగా, పెద్ద చెరువు తూము తలుపులు తెరిచిన విషయం తమకు తెలియదని వారు చెబుతున్నారన్నారు. దీనివలన సుమారు పదహారు ఎకరాల పంట పొలాలు ఇక్కడ మునిగిపోయా యని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో పాటు తీవ్రంగా నష్టపోయామని, దయతో దీనిపై తగు విచారణ జరిపి, తమకు న్యాయం చేయాలని కలెక్టర్ కు అందజేసిన వినపత్రంలో కోరారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న కాలువను సుమారు 200 మీ దూరము 2 పీట్ల లోతుతో తవ్వించిన యెడల ఎవరికి కూడ నష్టము వాటిల్లదని, ఆ కాలువను పూర్తి చేయించి తమను ఆదుకోవాలని అ వినతి పత్రంలో కోరారు. కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వారిలో పెంటమల్ల అంజ య్య, గంట నరసయ్య, గంట మల్లయ్య, సల్వాది పాపయ్య, పెంటమల్ల లక్ష్మయ్య, ఎరగబోయిన సత్యనారాయణ, ఎరగబోయిన అంజయ్య, అంజయ్య, బండ మల్లరెడ్డి తదితర రైతులు ఉన్నారు.




## విద్యార్థుల నమోదు, హాజరు పెంపుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలి

### జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి!!

### వట్టిమర్తి జడ్పీహెచ్ఎస్,ఎంపీపీఎస్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు



**చిట్యాల రూరల్, ఆగస్టు ll, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు శాతం, అభ్యాసనాభివృద్ధి పెంపు కోసం ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. సోమవారం చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు, బోధన విధానాలను పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్ పీ) వినియోగించుకొని భోదనాభ్యాసన చేపట్టాలని, టీచర్స్ డైరీ తప్పనిసరిగా రాయాలని సూచించారు. ఆరో తరగతిలో చేరికల సంఖ్యను పెంచాలన్నారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఆర్ఎస్ హాజరు, టీచర్స్ డైరీ, విద్యార్థుల వర్క్ బుక్స్ ను పరిశీలించారు. మూడో తరగతి విద్యార్థులను తెలుగు, ఆంగ్లం, గణితం విషయాలలో సామర్థ్యాలను పరీక్షించి ప్రశంసించారు. అన్ని తరగతులలో కూడా అభ్యాసనాభివృద్ధి, ప్రగతి పెంపు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెరువుగట్టు ప్రాథమిక పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత...

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 11*




చెరువుగట్టు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విజ్ఞప్తి మేరకు సౌండ్ బాక్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులకు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి. చేతుల మీదుగా అందజేశారు. ఈ మైక్ బాక్స్ ను చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ మరియు దాసోజు శంకరాచారి (కోటి) దాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. దాతలు మాట్లా డుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమైన ఏ సహాయం కావాలన్నా భవిష్యత్తులోనూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు, గ్రామ ప్రజలు దాతల దాతృత్వాన్ని అభినందించారు. సౌండ్ బాక్స్ పాఠశాలలో సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు, జాతీయ పండుగలు, సైన్స్ ఫేర్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడనుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు కొత్త పరికరం అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## పింఛన్ల పెంపు హామీ అమలు చేయాలి : మంద కృష్ణమాదిగ

**చిట్యాల, ఆగస్టు ll, ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేయూత పింఛన్ లబ్ధిదారులైన వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లను పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. చిట్యాలలో సోమవారం నకిరేకల్, మునుగోడు నియోజక వర్గాల స్థాయి చేయూత పింఛన్ దారుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చి ఇరవై నెలలు దాటినా సీఎం రేవంత్ రెడ్డి పింఛన్ల పెంపుపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వృద్ధులకు 2000 పింఛన్ ను 4000కి, దివ్యాంగుల పింఛన్ను 4,000 నుండి 6,000కి పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. పేదల సమస్యల పరిష్కారంలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్లకు చిత్తశుద్ధి లేదని ఆయన మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగుల పింఛన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపు వంటి కార్యక్రమాలు ఎమ్మార్పీఎస్ పోరాటాల ఫలితమని అయి గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లకుండా, ప్రభుత్వంపై ఒత్తిడి తేల్చకుండా మోనం పాటిస్తున్నారని విమర్శించారు. పింఛన్ పెంపు కోసం సెప్టెంబర్ 03న హైదరాబాద్లో జరగనున్న బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు తుమ్మల లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించగా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్, నాయకులు చిన్నపాక మత్స్యగిరి, మేడి శంకర్ మాదిగ, ఎరసాని గోపాల్, వేడి కృష్ణ, నక్క కష్ట, నక్క అశోక్, పాల కృష్ణ, వేలుపల్లి మదు, గర్రం ఉపేందర్, మేతరి రాములు, జెల్లా మొకటేష్, వెంకన్న, సహదేవులు, నర్శిహ్మాగౌడ్ పాల్గొన్నారు.



## రైతుభీమా వానాకాలం 2025 దరఖాస్తుకి ఆహ్వానం....!!

*ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు11*



2025 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా కొరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగు తుంది, 05.06.2025 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చి, ఆధార్ కార్డు ప్రకారం 14.08.1966 నుండి 14.08.2007 సంవత్సరాల మధ్య జన్మించి, 18నుంచి 59సంవత్సరాల మధ్య వయసులో ఉన్న రైతులు అందరు కూడ కేతేపల్లి, భీమారం, ఇప్పలగూడెం గ్రామాలలో ఉన్న రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మీ యొక్కదరఖాస్తులనుస్వయంగా పట్టాదారు(రైతు)వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సి ఉందిగా వ్యవసాయ శాఖ తరపున తెలియ జేయడం జరుగుతున్నది, గతంలోరైతుబీమాచేయించుకొని నామిని మార్చుకో తలచిన వారు కూడా స్వయంగా వచ్చి తమ దరఖాస్తులు సమర్పించగలరు, రైతుభీమా కొరకు కావలసిన పత్రాలు. రైతు పట్టాదారు పాస్ పుస్తకంభీమాచేయించుకొనేరైతు ఆధార్ కార్డునామినీ ఆధార్కార్డు గమనిక భీమా యించుకొనేరైతు తప్పనిసరిగా రావాలి. గడువు తేది. 13.08.2025 మండల వ్యవసాయ అధికారి. వ్యవసాయశాఖ కేతేపల్లి అధికారులు తెలియజేయుచున్నారు.

# సాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతులు

**సాగర్‌లో నీళ్లు ఉన్నా విడుదల చేయడంలో ప్రభుత్వ నిరక్ష ్యం**

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ..**

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 11 :* సాగునీటి సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాగర్ నిండా నీళ్లు ఉన్న కానీ రైతులకు నీళ్లను విడుదల చేయడంలో ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. నల్లగొండ కలెక్టరేట్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి నల్లగొండ జిల్లాలో సాగునీటి సమస్యలపై, నియోజకవర్గంలోని నీటి ప్రాజెక్టులకు నీటి సరఫరాపై సోమవారం ఆయన అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూనల్లగొండ జిల్లా రైతులు గత కొన్ని సంవత్సరాలుగా సాగునీటి సమస్యలతో నానా ఇబ్బందులు పడుతున్నాన్నారు. ఈ సారి పరిస్థితి మరింత దారుణంగా మారిందనీ ఆరోపించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండిపోయినా, ఏఎమ్మార్పీ ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు తగిన నీరు అందకపోవడం అనేది పూర్తిగా ప్రభుత్వ నిరక్ష్యాన్నికి నిదర్శనమన్నారు. ఏఎమ్మార్పీ నాలుగో మోటార్ (యూనిట్) క్యాపిటల్ ఓవర్ హాలింగ్ మరమ్మతు పనులు రెండు నెలల క్రితం ప్రారంభ మైనప్పటికీ, సకాలంలో పూర్తి చేయక పోవడం ఘోర వైఫల్యమన్నారు. జూలైలోనే పూర్తి కావాల్సిన ఈ పనులు ఆగస్టు నెల వచ్చినా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఈ ఆలస్యం వలన ప్రస్తుతం మూడు మోటార్ల ద్వారానే 1800 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదల అవుతోందనీ, అందులో 525 క్యూసెక్కులు జంట నగరాలకు, 30 క్యూసెక్కులు మిషన్ భగీరథకు, 1200 క్యూసెక్కులు ఉదయ సముద్రం నింపేందుకు వాడుతున్నారనీ, దీంతో ఆయకట్టుకు నీరు చేరడం లేదన్నారు. ప్రధాన కాల్వ నీటి విడుదలను 1200 క్యూసెక్కుల నుండి 950 క్యూసెక్కులకు తగ్గించడం జరిగిందనీ, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజ్‌కి చేరి, గుడిపల్లి, గుర్రంపోడ్ మండలాల్లో వేల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మాత్రమే కాకుండా శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా విడుదలైన నీటిని నిల్వ చేసు కోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. సరైన ప్రణాళికతో నిల్వ చేసి ఉంటే నల్లగొండ జిల్లాకు ఈ స్థాయి కష్టాలు వచ్చేవి కావన్నారు. ఉదయ సముద్రం ప్రాజెక్టుకు 1200 క్యూసెక్కుల నీటిని కేటాయిస్తూనే, అందులో కేవలం 1.2 క్యూసెక్కుల నీటినే తాగునీటి కోసం విని యోగించడం, మిగతా నీటిని సరైన విధంగా పంపిణీ చేయకపోవడం బాధాకరమన్నారు. కేవలం 0.5 క్యూసెక్కుల నీటితో బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం, అయిటిపాముల ప్రాజెక్టులను నింపడం అసాధ్యం అని సాంకేతి కంగా తెలిసినా, ప్రభుత్వం ఈ విషయాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. గత సంవత్సరం ఇదే పరిస్థితి ఏర్పడినప్పటికీ పాఠాలు నేర్చు కోకుండా, ఈ సంవత్సరం ముందస్తు ప్రణాళికలు లేకుండా వ్యవహరించడం రైతుల పట్ల ప్రభుత్వ నిరక్ష్యాన్ని, అగౌరవాన్ని స్పష్టంగా చూపి స్తోందన్నారు. సాగర్‌లో నీరు సమృద్ధిగా ఉండి





కూడా రైతులు ధర్నాలకు దిగే పరిస్థితి రావడం దురదృష్టకరమని, దీనిపై ప్రభుత్వం తక్షణ జోక్యం చేసుకొని ఏఎమ్మార్పీ నాలుగో మోటార్ మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన వెంటనే పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు. మోటార్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేసేలా చేసి, రోజుకు కనీసం 2400 క్యూసెక్కుల నీటి విడుదలకు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని డిస్ట్రిబ్యూటరీలు, మైనర్లకు సమానంగా సాగునీరు చేరేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలనీ కోరారు. శ్రీశైలం, ఉదయ సముద్రం నీటి వినియోగం పై సమగ్ర సమీక్ష చేసి, జిల్లాకు గరిష్ట లాభం చేకూరేలా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిరక్ష్య ధోరణి వల్ల రైతుల ఆగ్రహం రోజురోజుకూ పెరుగుతోందనీ, తక్షణ చర్యలు తీసుకోకపోతే, జిల్లా రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే పరిస్థితి తప్పదనీ హెచ్చరించారు. ఆయన వెంట పలువురురు బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

# నులిపురుగుల నివారణకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు ll:** ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పని సరిగా అల్బెండ జోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. పిల్లల్లో మానసిక, శారీరక పెరుగుదలకు తప్పనిసరిగా ఆల్బెండజోళ్ మాత్రలు వేయిం చాలని అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్నీ పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోళ్ మందులు తినిపించారు. కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల పిల్లల్లో ఎదుగుదల ఆగిపోతుందని ,ఇది రక్తహీనతతో పాటు, కడుపునొప్పి, ఇతర రకాల నొప్పులకు, మానసిక వైకల్యానికి దారి తీసే ప్రమాదం ఉందని, ఎత్తు, బరువు మూర్తిమత్వం ఎదుగుదల ఉండదని, అందువల్ల ఒకటి నుండి 19 సంవత్స రాల వయసున్న పిల్లలందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని చెప్పారు. ఆల్బెండజోళ్ మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి ప్రమాదం లేదని, భోజనం తర్వాత ఈ మాత్రలు వేసుకోవాలని, జిల్లాలో 19 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరికీ నూటికి నూరు శాతం ఆల్బెండజోళ్ మాత్రలు వేయించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆమె ఆదేశించారు.



ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీల ఆధ్వర్యంలో డాక్టర్ల పర్యవేక్షణలో ఈ మాత్రలు వేయటం జరుగు తుందని, అందువలన ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, మాత్రలు వేసుకున్న తర్వాత 30 నిమిషాలు పరిశీలనలో ఉంచడం జరుగు తుందని ,ఎవరికైనా ఇబ్బందులు ఏర్పడినట్లయితే తక్షణమే వైద్యుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు ఆల్బెండజోళ్ వేయించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు తినిపించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా ఆల్బెండజోళ్ మాత్రలు తీసు కోవాలని, దీని వల్ల రక్తహీనత వంటివి రాకుండా ఉంటాయని, నులి పురుగులు మానసికంగా ఎదగ నీయకుండా చేస్తాయని అందువల్ల ఈ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. కాగా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లాలో మూడు లక్షల 86,134 మంది 119 సంవత్స రాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలన్నది లక్ష ్యం. ఇందులో 2093 అంగ న్వాడి కేంద్రాలలోని పిల్లలకు ,1552 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు, 404 ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థులకు ,13 జూనియర్ కళాశాలలు, 61 ప్రైవేటు జూనియర్ కళాశాలలు, ఐదు టెక్నికల్ కళాశాలలో, 11 ఒకేషనల్ కళాశాల విద్యార్థులకు ఈ మాత్రలు ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నది. ఇందుకు గాను జిల్లాకు 4 లక్షల 15800 ఆల్బెండ జోళ్ మాత్రలు వచ్చాయి. .ఏదైనా కారణం చేత 11 న ఆల్ బెండ జోల్ మాత్రలు వేయించు కొనని పిల్లలు ఈ నెల 18 న నిర్వహించే మాప్ అప్ కార్యక్రమంలో మాత్రలు వేయించు కోవచ్చు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ , రవి,రేణుక, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా మాస్ మీడియా అధికారి తిరుపతి రావ్, ఇతర అధికారులు , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**పాలడుగు నాగార్జున, సయ్యద్ హాసం**

నల్గొండ రూరల్ ఆగస్టు 11, ప్రభాతవార్త:నల్గొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ పండుగ లింగయ్య కుమారుడు పండుగ శ్రీను సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం మండల కమిటీ నాయకుల ఆధ్వర్యంలో వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు కొండా అనురాధ, మండల కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, బొల్లు రవీందర్, ఉప్పుల గోపాలు, చందనపల్లి శాఖ కార్యదర్శి గంగుల యాదయ్య, నాగరాజు, సైదులు తదితరులున్నారు.




# నేర నియత్రణలో మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలి




**నల్గొండ .ప్రతినిధి .ప్రభాత వార్త .ఆగస్టు ll** జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీలు, వారికి ఎదురయ్యే సమస్యలు, పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తిస్తే ఎదురయ్యే సమస్యలు,కుటుంబ తరుపున సమస్యల పై అడిగి తెలుసుకోనీ అనే నినాదం తో నూతన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సిబ్బంది పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్, దిదిగివిళీ, టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. మహిళా సిబ్బంది కి సెల్ఫ్ డిఫెన్స్ పైన శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు.ఈ సమావేశం తిళీశి మోనిక , అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్.బి సీఐ రాము, కరుణాకర్, సంతోష్,సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్

*చంద్ర పవార్ నల్గొండ. ప్రభాతవార్త .ఆగస్టు 11*



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

## బీహార్ లో ఓట్ల తొలగింపును ఎన్నికల కమీషన్ మానుకోవాలి

*బీబీనగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:*

ఎన్నికల కమిషన్ ను అడ్డం పెట్టుకొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీహార్ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో వాస్తవమైన ఓటర్లను సుమారు 65 లక్షల మందిని ఓటరు జాబితా నుండి తొలగించడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ జరగనున్న బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపొందడం కోసం ఎన్నికల కమిషన్ ను పావుగా వాడుకొని బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరుతో సుమారు 65 లక్షల ఓటర్లను తొలగించడం అంటే జీవం ఉన్న వారిని నిర్జీవులుగా మార్చడమేనని అన్నారు. ఈ చర్య దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క బీహార్ రాష్ట్రం లోనే కాకుండా వివిధ రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోను ఇట్లాంటి అవకతవకలు జరిగాయని, ఈవీఎం ట్యాంపరింగ్ చేశారని ప్రతిపక్ష పార్టీలు




గగ్గోలుపెట్టినా ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పకపోవడం చూస్తుంటే నిజంగానే ఎన్నికల కమిషన్, బిజెపి లు కుమ్మక్కయ్యాయని నమ్మవలసి వస్తుందని అన్నారు. బెంగళూరు సెంట్రల్ పార్లమెంట్ పరిధిలోని మహదేవ్ పుర అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు పద్ధతులద్వారా వేలాది మంది ఓటర్లను ఓటర్ల జాబితాలో తప్పుడు పద్ధతిలో నమోదు చేశారని ఆధారాలతో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పెట్టిన రిపోర్టుపై ఎన్నికల కమీషన్ , బిజెపి ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. బిజెపి పార్టీకి రానున్న కాలంలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు లోకదాస్ పవన్, బండారు భగత్, ఎండి మునీర్, పర్వతం మల్లేష్, లోకదాసు సిద్ధూ, ఆకారం నాగరాజు, సగ్గు కృష్ణ, చింతల స్వామి, సుబ్బారావు, జయసింగ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

*భువనగిరి రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త*

: పేద ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్ యమని స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి అన్న. సోమవారం పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో పర్యటించారు. 9వ వార్డులో నూతనంగా నిర్మించిన వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. 20 వార్డులో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు అడిగి తెలుసుకుని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పద మూడవ వార్డులో విద్యుత్ సమస్య పరిష్కరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని, మెడికల్ కళాశాలని సందర్శించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడుతూ డాక్టర్లు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే



రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న పనుల్లో నాణ్యత లోపం ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా సూపరిండెంటును ఆదేశించారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరికరాలు ఉన్నాయని డాక్టర్లు సమయపాలన పాటించి

## గెలిచి 24 నెలలు గడుస్తున్న రోడ్డు పనులు పూర్తికాలే

*బిజెపిబొమ్మలరామారం ఆగస్టు 11 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని చీకటి మామిడి నుండి వాలు తండా ,కేకే తండా, చౌదర్పల్లి వరకు ఉన్న బీటీ రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలని బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో చీకటి మామిడి తుర్కపల్లి ప్రధాన రహదారిపై సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటి మామిడి నుండి చౌదరిపల్లి వరకు సుమారు 10 తండాలు ఈ రోడ్డు మార్గంగా ప్రయాణిస్తారని ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించడం యమలోకానికి ప్రయాణించే విధంగానే రోడ్డు తయారయిందని ఇప్పటికే చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరిగాయని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గెలవగానే రోడ్డును వేయిస్తానని హామీ ఇచ్చారని గెలిచి 20 నెలలు దాటిన



ఈ రోడ్డు ముఖాన కూడా చూడడం లేదని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయించాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాకుండా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మాలోతు నరేష్ నాయక్, బిజెపి నాయకులు తండా ప్రజలు పాల్గొన్నారు .

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

*బొమ్మలరామారం ఆగస్టు 11 ప్రభాతవార్త*



: మండలంలోని హాజీపూర్ గ్రామానికి చెందిన యాట లక్ష్మమ్మ ఆకస్మికంగా మరణించడంతో వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం మాజీ ఎంపీటీసీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కిర్ రాజేందర్ రెడ్డి స్వామి వివేకానంద ట్రస్ట్ నుండి ఆర్థిక సాయం వారి కూతురుకు అందజేశారు అనంతరం మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాల సహకరిస్తానని వారి కుటుంబాల సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మాదాపూర్ మాజీ సర్పంచ్ యాట పెంటయ్య.పాముల నర్సింలు. యాట భాస్కర్.పాముల రవీందర్. తుమ్మల కుమార్.తుమ్మల రమేష్. దూడల బిక్షపతి గౌడ్. పరిదా మహేష్.దూడల భాస్కర్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు...

## నిషేధిత గుట్కాలు అమ్మితే క్రిమినల్ కేసులు తప్పవు

**రమేష్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్**

*భువనగిరి రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని వ్యాపారులు నిషేధిత గుట్కాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు తప్పవని పట్టణ సహకరి ఇన్స్పెక్టర్ రమేష్ హెచ్చరించారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని వివిధ పాన్ షాపులు, కిరాణా షాపుల పైన పట్టణ పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో నిషేధిత పొగాకు సంబంధిత ప్యాకెట్లను సీజ్ చేసినట్లు, రామ్ నగర్ లోని చిన్నం శ్రీశైలం ఇంట్లో భారీ ఎత్తున నిషేధిత పొగాకు సంబంధిత ప్యాకెట్లను సీజ్ చేసి వ్యక్తుల పైన క్రిమినల్ కేసులను నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా నిషేధిత గుట్కాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తనిఖీల్లో ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త



## అలుగు పోస్తున్న చెరువులు, నిండిన కుంటలు



*బీబీనగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త*

:వరుసగా కురుస్తున్న వర్షాలకు మండలంలో పలుచెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. మండల పరిధిలోని కొండమడుగు, నెమరగొముల, మహాదేవపురం పరిధిలోని తనుమాన్ కుంట, బీబీ చెరువు, ఎల్లమ్మ గండి చెరువు, కవ్వచెరువు అలుగు పోస్తున్నాయి. చెరువులు నిండుకుండల అనిపిస్తున్నాయి. బీబీనగర్ పెద్ద చెరువుకు పైన ఉన్న చెరువుల అలుగు పోస్తుండడంతో పెద్ద ఎత్తున వరద నీరు బీబీనగర్ పెద్ద చెరువుకు చేరుతుంది. చెరువులు అలుగు పోస్తుండడంతో గ్రామస్తులు పూజలు నిర్వహించారు. రాయరావుపేట గ్రామంలో భారీ వర్షానికి వరి చేను నీట మునిగాయి. చిన్నిటి వాగు ద్వారా పెద్ద ఎత్తున వరద నీరు ప్రవహించడంతో మండల పరిధిలోని రావి పహాడ్ బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహించడంతో సోమవారం ఉదయం రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

## ఒకే కుటుంబం ఓట్లు ఒకే వార్డులో.

*.. బొమ్మలరామారం ఆగస్టు 11 ప్రభాతవార్త*

: ఒకే కుటుంబం ఓట్లు ఒకే వార్డులో వచ్చే విధంగా ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. దాంట్లో భాగంగా ప్రతి మండలంలో ఒక గ్రామ పంచాయతీని ఓట్ల సవరణ చేశారు బొమ్మలరామారం మండలంలోని 35 గ్రామపంచాయతీలలో 284 వార్డులు 30,569 ఓట్లు ఉండగా గతంలో కొత్తగా నమోదైన ఓట్లు గ్రామపంచాయతీలోని పదవ వార్డులో వారు ఓటు హక్కు ఉంటుండే అలా కాకుండా నేడు కుటుంబంలో కొత్తగా వచ్చిన ఓట్లకు అదే వార్డులో వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. అలా ప్రతిపాదన చేసిన వార్డులను గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి ఐపి అడ్రస్లలో నమోదు చేయగా ఎంపీడీవో ఆయన ఐపీ లో నుండి డిపిఓ కి పంపుతారు అలా ఒకే కుటుంబం ఓట్లు ఒకే వార్డులో ఉంటాయని సమాచారం బొమ్మలరామారం మండలంలోని గ్రామపంచాయతీల వారిగా గరిష్టంగా ఒక గ్రామపంచాయతీలో 10 వార్డులు కనిష్టంగా ఒక గ్రామ పంచాయతీలలో ఆరు వార్డులుగా ఉన్నాయని ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ తెలిపారు.

## గీత కార్మికుల ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమం విషయంలో నిరక్ష ్యంగా వ్యవరిస్తుందని కళ్ళు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని వైయస్సార్ గార్డెన్లో సోమవారం కళ్ళు గీత కార్మిక జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ గీత కార్మిక వృత్తిలో ప్రమాదాలకు గురై మరణించిన 710 మందికి ఎక్స్ గ్రేషియా మంజూరైన 12 కోట్ల 60 లక్షలు సంవత్సరం గడిచినా లబ్ధిదారులకు లేకపోవడం ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగించాలని అన్నారు. భువనగిరి జిల్లాలోని నందనంలో గీత కార్మికుల ఉపాధి అవకాశాలు పెరగడానికి నిర్మించిన నీరా కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని, గీత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ..



## వ్యక్తిగత పరిశుభ్రతతో నులి పురుగుల వ్యాప్తిని నివారించవచ్చు

*త్రిపురారం. ప్రభాతవార్త:*

తొలకరి వర్షాలు ప్రారంభమై వాతావరణం చల్లబడినప్పుడు సుప్చావస్థలో ఉన్న పరాన్న జీవులు వృద్ధి చెంది నులిపురుగులుగా తయారై వ్యక్తిగత పరిశుభ్రత లోపించినప్పుడు అవి ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశముంటుందని మండల వైద్యాధికారి డాక్టర్ మాలోతు సంజయ్ అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా మండలంలోని కంప సాగర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మండల కేంద్రంలో గిరిజన మినీ గురుకుల బాలికల పాఠశాలల్లో జాతీయ నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రకాల నులిపురుగుల వ్యాప్తిని నివారించేందుకు నులిపురుగుల వ్యాప్తి లక్షణాలను గుర్తించి వాటి నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, భోజనానికి ముందు, మలవిసర్జన తరవాత చేతులను సబ్బు నీళ్ళతో శుభ్రంగా కడుక్కోవాల న్నారు. ఉండిన వంటకాలు, ఆహార పదార్థాలపై ధూళి పడకుండా ఆహారాన్ని



కప్పి వేయడంతో పాటు, సరిగా ఉడికించిన ఆహార పదార్థాలను భుజించాలన్నారు. బహిరంగ మలవిసర్జన ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్డిని ఉపయోగించాలన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ ని విస్తృతంగా ప్రచారం చేయాలని, అన్ని కూరగాయలను ముందు ఉప్పు నీటితో శుభ్రం చేయాలని, బయటి పదార్థాలను తినకూడదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపరిధిలోగల 9 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో4,300 మంది పిల్లలకు గాను 3,8 69 మంది పిల్లలకు నులిపురుగులు మాత్రలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలను ప్రత్యేక అధికారి విజయలక్ష్మి ్ర, ప్రధానోపాధ్యాయులు ఇందిర, వైద్యారోగ్య సిబ్బంది తదితరులున్నారు.

## సబ్సిడీ పై రైతులకు వ్యవసాయ పనిముట్లు

*మాడుగులపల్లి, ఆగస్టు 11ప్రభాత వార్త*



వ్యవసాయ యాంత్రీకరణలో ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవ లంబిస్తున్నేపథ్యంలో, ప్రభుత ్వం రైతుల కు, సబ్సిడీ పై,సబ ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజెషన్ పథకం కింద దళిత, గిరిజ న,మహిళా రైతులకు 50 శాతం, మిగతా రైతులకు 40శాతం రాయితీ పై వ్యవసాయ పనివ ఋట్లను అందించనున్నందున మండల రైతులు భూమి పట్టా పాసు పుస్తకం, ఆధార్,ఈ సీ, పహాణి మొదలగు ధ్రువీకరణ పత్రాల వ్యవసాయ అధికారి శివరాం ప్రకటనలో తెలిపారు.

## తాగుబోతులకు అడ్డాగ పాఠశాల

*మాడుగులపల్లి, ఆగస్టు 11ప్రభాతవార్త*



విద్యా బుద్దులు నేర్చుకునే పాఠశాలలో, భావి భారత పౌరులను తీర్చి దిద్దే తరగతి గదులలో, గుర్తు తెలియని కొందరు మూర్ఖపు తాగుబోతులు,రాత్రి సమయంలో చెరువుపల్లి గ్రామ ఉన్నత పాఠశాల తరగతి గదులలోనే మూత్ర విసర్జన చేస్తున్నారని, తాగేసిన సెగరెట్ పీకలు అక్కడే వేయడం,ఖాళీమద్యంసీసాలను అక్కడే పడవేయడంతో ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు బయ బ్రాంతులకు గురవుతున్నారని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలనని,పాఠశాల ఉపాధ్యాయుడు ప్రభుదాస్ గ్రామస్తులకు,యువతకు సూచించారు.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*మిర్యాలగూడ. ఆగస్టు 11 ప్రభాతవార్త*



విద్యార్థి దశ నుంచే బాలికలు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని షీ టీం ఏఎస్ఐ తబిత అన్నారు. సోమవారం పట్టణం లోని ఎస్ ఆర్ పాఠశాల లో షీ టీం సేవల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో 100 కు సమాచారం ఇచ్చి రక్షణ పొందాలని సోషల్ మీడియా వేధింపుల గురించి పిర్యాదు చేస్తే సమాచారం గొప్యంగా ఉంచి నిందితుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ. ఆగస్టు 11 ప్రభాతవార్త*



అర్హులైన ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసు కోవాలని 34వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఉబ్బపల్లి కాశయ్య కోరారు. సోమవారం షాబున ్గర్ కాలనీ లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల పాలనలో అమలు చేసిన 18 సంక్షేమ పథకాల ప్రచార పత్రాలని ఇంటింటికి తిరిగి పంచారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో చాంద్ భాషా , రాపోలు శీను,వెంకటేశ్వర్లు , బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

### అజ్మీర సైదులు నాయక్



*మిర్యాలగూడ, ఆగస్టు 11 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా2025 26 భీమా సంవత్సరం కింద కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన వారు5 జూన్ 2025 వరకు భూభారతిలో డిజిటల్ సంతకం అయి ఉండాలి, ఇంతకుముందు దరఖాస్తు చేసుకోని 1859 ఏళ్ల రైతులు ఈ నెల11 సోమవారం నుండి 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని దామరచర్ల మండల వ్యవసాయ విస్తరణ అధికారి అజ్మీర సైదులు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బీమా పథకం కింద నమోదైన రైతులు ఏ విధంగా మరణించినా (సహజ మరణం కూడా)వారి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుందన్నారు. పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు రైతుబీమాకు అర్హులు. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే అన్నారు.రైతు బీమా చేసుకోవడానికిదరఖాస్తు ఫారంతో రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 5 జున్ 2025 వరకు భూ భారతిలో డిజిటల్ సంతకం అయిన ఆన్లైన్ పత్రం,ఇంతకుముందు రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా నామినీని మార్చుకోవచ్చు అన్నారు. దరఖాస్తు ఫారం తప్పనిసరిగా రైతు వేదికకు వచ్చి ఇవ్వాలన్నారు.

## ఆర్టీసీ డిపో ముందు ధర్నా

*మిర్యాలగూడ. ఆగస్టు 11 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నుండి హైదరాబాదు వెళ్లే ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడానికి నిరసిస్తూ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన నల్గొండ జిల్లా అధ్యక్షులు ధనావత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసీ చార్జీలను పెంచడం సిగ్గు చేటు అన్నారు. మహిళలకు ఉచిత బస్సులను చెప్పి అక్రమంగా డబ్బును పోగు చేసుకోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. . కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు దస్రునాయక్,బీసీ సంఘం నాయకులు రమేష్,సేవాలాల్ సేన నాయకులు అనిల్ నాయక్, రాందాస్ నాయక్, హరీష్ నాయక్,బాబు నాయక్,చంద్రు నాయక్,దినేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## రైతు భీమా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

*మిర్యాలగూడ. ఆగస్టు 11 ప్రభాతవార్త రాష్ట్ర*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా పథకం 2025 26 సంవత్సరానికి గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మిర్యాలగూడ ఇన్చార్జి ఏ డి ఈ ధీరావత్ సైదా నాయక్ సోమవారం తెలిపారు. 2025 జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది డిజిటల్ సంతకం అయిన రైతులు పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 1859 ఏళ్లలోపు వయసుకలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు బీమా పథకం కింద నమోదైన రైతులు దురదృష్టవశత్తు మరణిస్తే రూ. 5 లక్షల పరిహారం అందుతుందన్నారు. గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్ళీ అవసరం లేదన్నారు. అప్లికేషన్, దరఖాస్తుదారు ఆధార్ కార్డు, నామిని ఆధార్ పట్టాదారు పాసుపుస్తకం జీరాక్స్ ప్రతులు సమర్పించాలని కోరారు. గత దరఖాస్తుల్లో పొరపాట్లు ఉన్నా సరి చేసుకోవచ్చు అన్నారు.

## వెంకట్ రెడ్డికి పలువురి పరామర్శ.

*మిర్యాలగూడ. ఆగస్టు 11 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు బెద్దూరి వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో సోమవారం సీఎల్పీ మాజీ నేత, పిసిసి రాజకీయ వ్యవహారాలను కమిటీ సభ్యులు కుందూరు జానారెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఆరోగ్యం కుదుటపడేంతవరకు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు సూదిరెడ్డి శేఖర్ రెడ్డి,మచ్చ వెంకన్న. కంచుగట్ల లింగయ్య యాదవ్. బలరాం నాయక్ తదితరులున్నారు.

## భావితరాల భవిష్యత్తు బిజెపి లక్ష్యం

**గరిడేపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త :**

భావితరాల భవిష్యత్తు లక్ష్యంగా కేంద్రంలో బిజెపి మోడీ ఆధ్వర్యంలో పాలన సాగిస్తుందని టెలికాం సెంట్రల్ బోర్డ్ మాజీ సభ్యులు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ని ఆయన పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చవ్వా వెంకటరెడ్డి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశ సైనికులకు, భావి భారత పౌరులకు, అన్నదాత రైతన్నలకు అగ్ర పీఠమిస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు స్థానిక సంస్థలకు నిధులు ఇచ్చే పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నిధులు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 65 ఏళ్ల దౌర్భాగ్య పాలనను తూలనాడుతూ నరేంద్ర మోడీ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం గ్రామాలలో దేదీప్యమైన అభివృద్ధిని కొనసాగిస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మస్కబారిన కాంగ్రెస్ చరిత్రను కాలరాస్తూ ఇంటింటికి



అనేక సంక్షేమ పథకాల అందించిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సిసి రోడ్ల నిర్మాణం, మురుగు కాలవల ఆధునికరణ, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, మైగ్రేషన్ షెడ్లు, రైతు వేదికలు, పాఠశాలల్లో ఆధునీకరణ వసతులు, క్రీడా ప్రాంగణాలు, పల్లె దవాఖానాలు, ఎల్ఈడి బల్బులతో విద్యుత్ ఆధునికరణ, గ్రామపంచాయతీ భవనాలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, ఉపాధి హామీ పనులు, ఇంటింటికి ఉచిత రేషన్ బియ్యం, ఉజ్వల గ్యాస్ యోజన, అంగన్వాడీలకు పౌష్టికాహారం, రైతులకు ఎరువులపై సబ్సిడీ, ఎకరాకు 6000 రూపాయల కిసాన్ సమ్మాన్ నిధి యోజన లాంటి సంక్షేమ పథకాలను నిర్విరామంగా మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పల్లె సీమలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలంటే బిజెపి ని గెలిపించాలని ఆయన కోరారు. పేద మధ్యతరగతి ప్రజలకు నిరంతరం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజల అండగా నిలవాలని ఆయన కోరారు.




## ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

సిఐ చరమందరాజు

**హుజూర్‌నగర్ క్రైమ్, ఆగష్టు 11, ప్రభాతవార్త:**



హుజూర్‌నగర్ పట్టణంలో జరగనున్న ముత్యాలమ్మ జాతర సంప్రదాయం ప్రకారం ప్రశాంతంగా జరుపుకోవాలని పట్టణ ప్రజలకు సిఐ చరమందరాజు సూచించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17, 18, 21 తేదీల్లో నిర్వహించే ముత్యాలమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది మాదిరిగా జాతర సమయంలో ప్రణాళిక బద్దంగా జాతర నిర్వహించాలని సూచించారు. ముత్యాలమ్మ, కనకదుర్గమ్మ ఆలయాల ప్రాంగణాలలో రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక సంబందింత ఫ్లెక్సీలు పెట్టవద్దని చెప్పారు. జాతరలో డిజేలకు అనుమతి లేదని కమిటి సభ్యులకు తెలిపారు. సమావేశం లో కంచర్ల అరవింద్‌రెడ్డి, పశ్యా శ్రీనివాసరెడ్డి, నర్సింగ్ వెంకటేశ్వర్లు, తండు ప్రసాదు, తండు సాయిరామ్, బెల్లంకొండ అమర్, పేరం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో నులిపురుగుల నివారణ

వైద్యాధికారిపున్న నాగిని

**నేరేడుచర్ల, ఆగస్టు 11, ప్రభాతవార్త:**



పరిశుభ్రతతో నులిపురుగుల నివారించవచ్చని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిని పున్న నాగిని అన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు తహసీల్దార్ సురగిసైదులు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డితో కలిసి అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరేడుచర్ల పాలకీడు మండలాల్లోని 54 పాఠశాలల్లో 8569 విద్యార్థులకు, 38 అంగన్వాడి పాఠశాలలోని 1135 మంది విద్యార్థులకు ఆల్బెంజెండల్ మాత్రలు పేర్కొన్నారు. 19 ఏళ్లలోపు పిల్లలపై నులిపురుగుల తీవ్ర ప్రభాం చూపుతాయన్నారు. చేతులను శుభ్రం చేసుకోకుండా ఆహారం తీసుకుంటే రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులుపీల్చువడంతోచిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడుతారని తెలిపారు. నులిపురుగులు పేగులను ఆవాసంగా మార్చుకొని వేల సంఖ్యలోగుడ్లు పెదతాయిని, మలవిసర్జన ద్వారా బయట కొచ్చి మనచుట్టూ పరిసరాల్లో వ్యాపించి మట్టిలో కలిసిపోతాయన్నారు. మన మట్టిలో ఆడుకొని చేతులు కడుక్కోకుండా తింటే అవి మన పొట్టలోకి చేరుతాయని, అందుకే పరిశుభ్రంగా ఉండాలని కోరారు. మండలంలోని దిర్శించర్ల ప్రభుత్వ పాఠశాలలోలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి సౌమ్యశ్రీ ఆధ్వర్యంలో నులి పురుగు నివారణ మాత్రమే విద్యార్థులకు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టుమధు, పీహెచ్సీ సీఈఓ సల్వాది శ్రీనివాస్, మధు, నర్సయ్య, సునిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రద్ధగా చదువుకోవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలి

మాజీ ఎంపిపి పద్మ సైదేశ్వరరావు

**మేళ్లచెరువు ఆగష్ట్ 11 ప్రభాతవార్త:**



మండలంలోని రామాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం విద్యార్థులందరికీ మాజీ ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు తన సొంత ఖర్చుల తో టై, బెల్ట్‌లు అందజేశారు. విద్యార్థులంతా శ్రద్దగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు భూక్య రాములునాయక్, గంధం రంగారావు, కొట్టె రవీంద్రరావు, పిన్ని మధు, అర్వపల్లి హనుమంతరావు, రహీనాబేగం, ఉయ్యాల నాగేశ్వరరావు, భాస్కరరావు, బాలాజీ, బొగ్గారపు మదన్‌మోహనగుప్త, అరుణకుమారి, చంద్రశేఖర్, ఉపేందర్‌తోపాటు స్కూల్ కమిటి సభ్యులు, గ్రామపెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు సన్నిధిన గోమాతకు శ్రావణ పూజలు

**మేళ్లచెరువు, ఆగష్ట్ 11, ప్రభాతవార్త:**





స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా తొలుతగోమాతకు శ్రావణ పూజలు ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీస్వయంభు శివలింగమునకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వఅర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్దనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి తో పాటు ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 71 వ రోజుకు చేరిన 100 రోజుల ప్రణాళిక

**నేరేడుచర్ల, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 ప్రణాళిక కార్యక్రమం సోమవారం 71వ రోజు కు చేరింది. స్థానిక 1వ వార్డులోని పాత నేరేడుచర్ల నందు తడి చెత్త పొడి చెత్త మీద అవగాహన ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. 5వ వార్డులోని నర్సయ్యగూడెం తీది కాలనీ నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు, వీధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. 1వ వార్డులోని పాత నేరేడుచర్ల నందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను, పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి. శ్రీనివాస రావు, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గోపాలపురం లో రాత్రివేళ గస్తీ ఏర్పాటు చేయాలి

**హుజూర్‌నగర్ క్రైమ్, ఆగష్టు 11, ప్రభాతవార్త:**

హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం లో గత వారం రోజులుగా దొంగలు హల్ చల్ చేస్తున్నారని గోపాలపురం వాసులు తెలిపారు. గ్రామానికి చెందిన అడ్వకేటు కాల్వ శ్రీనివాసరావు సోమవారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.... గడిచిన పదిహేను రోజుల్లో గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు చోరీ అయ్యాయని చెప్పారు. ఇటీవల మేకలను, గొర్రెపోతులను చోరీ చేసి వాటిని వాహనంలో తరలించుకుపోయే ప్రయత్నిస్తుండగా వాటి యజమాని కుటుంబ సభ్యులు అలికిడి విని లేచి కేకలు వేయడంతో జీవాలను అక్కడే వదిలి దొంగలు వాహనంతో సహా ఉడాయించారని తెలిపారు. తరచుగా దొంగలు హల్ చల్ చేస్తున్నందున దొంగతనాలను అరికట్టడానికి పోలీసులు రాత్రివేళలో గస్తీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

**మేళ్లచెరువు, ఆగష్ట్ 11, ప్రభాతవార్త:**



స్థానిక కస్తూరి బాలబాలికల పాఠశాలలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా విద్యార్దులందరికీ అల్బండజోల్ నులిపురుగుల మాత్రలను విద్యార్దుల నోట్లో వేసి మింగించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులంతా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అన్నం తినే ముందు సబ్బుతో చేతులు కడుక్కోవాలని కోరారు. 19సంవత్సరాలలోపు గల విద్యార్దులంతా 6 నెలలకొకసారి అల్బండజోల్ నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా మింగాలని అన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత వస్తుందని, తరుచుగా అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతారని, తప్పనిసరిగా నులిపురుగుల నివారణ కోసం అల్బండజోల్ మాత్రలను విద్యార్థులందరు మింగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, రాజకుమార్, వినోద, రాములు, లక్ష్మితోపాటు వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్ద లు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**మేళ్లచెరువు, ఆగష్ట్ 11, ప్రభాతవార్త :**

మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈనెల 13వ తేది బుధవారం సాయంత్రం వరకు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం మండల వ్య వసాయాధికారి జాకోతు పద్మ కోరారు. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలలోపుగల రైతులంతా తమ రైతు ఆధార్‌కార్డ్, నామిని ఆధార్‌కార్డు, ప ట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్‌లను దరఖాస్తు ఫారంకు జత చేసి అందజేయాలని అన్నారు.

# బహుళజాతి కంపెనీలు అమెరికా తో వాణిజ్య ఒప్పందం ను రద్దు చేయాలి.

**క్విట్ ఇండియా గో బ్యాక్**

**13 న, దేశ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు,**

*రాజాపేట, ఆగస్టు 11 (ప్రభాతవార్త)*

రాజాపేట మండలం రఘునాథ పురం లో సోమవారం కేంద్ర ప్రభుత్వ,ట్రంప్ ల దిష్టి బొమ్మలను దగ్ధం చేసిన రైతులు, కార్మికులు అనంతరం మీడియాతో మాట్లాడారు.వ్యవసాయ రంగం,వ్యవసాయ యంత్రాలు,ఆహారపదార్థాలు ఇతర అనేక రంగాలలో ఎం ఎన్ సీ ల(బహుళజాతి కంపెనీలు)దోపిడీకి పూర్తి సహకారాన్ని ఇస్తూ,దేశ వ్యవసాయ రంగాన్ని బలహీనపరుస్తున్న మోడీ ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం ను రద్దు చేయాలని నాడు క్విట్ ఇండియా ఉద్యమం ఎలా జరిగిందో నేడు క్విట్ కార్పోరేట్,క్విట్ ఎం ఎన్ సీ (బహుళజాతి కంపెనీల) లను తరిమికొట్టాలనే డిమాండ్ తో సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్ కే ఎం) ఆగస్టు 13 న దేశ వ్యాప్తం నిరసనలు, మోడీ, ట్రంప్ ల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని ఇచ్చిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు



ఆర్.జనార్ధన్,రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య లు పిలుపు నిచ్చారు. రఘునాథ పురం లో భారత్ అమెరికా తో చేసుకున్న వాణిజ్య ఒప్పందం ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దిష్టి దిష్టిబొమ్మల దగ్ధం చేసారు.ఈ సందర్భంగా జనార్ధన్, రాజయ్యలు మాట్లాడుతూ అమెరికా తో వాణిజ్య ఒప్పందం అమలు మూలంగా బడా కార్పోరేట్ సంస్థలు పెద్ద ఎత్తున లాభాలు పొందుతాయే తప్ప,రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.బహుళజాతి కంపెనీల మార్కెట్ ను అభివృద్ధి చేసుకోవడానికి గడిచిన 10 సంవత్సరాల ట్రాక్టర్ లను వాడకూడదని, వాటి స్థానం లో కొత్త ట్రాక్టర్ లను కొనుగోలు చేయాలనే కుట్రలకు అమెరికా పూనుకుంటుందని,భారత వ్యవసాయ రంగాన్ని,రైతాంగాన్ని వారి దయాదాక్షి ణ్యాల పై ఆధారపడేలా,చివరికి వ్యవసాయాన్ని మొత్తం వారి చెప్పుచేతల్లో ఉండేలా కుట్రలు చేస్తుందని ఆరోపించారు.ఇంటి దొంగను ఈశ్వరుడెరుగడు అన్న చందంగా నేడు మోడీ ప్రభుత్వం బహుళజాతి కంపెనీల కు లొంగిపోయిందని విమర్శించారు.దేశంలో రైతాంగానికి సకాలంలో ఎరువులు, పురుగు మందులను,విత్తనాలను, రైతులకు నాణ్యమైనవి అందించకుండా,గిట్టుబాటు ధరలు ఇచ్చేలా,కల్తీ ని అరికట్టేల చర్యలు తీసుకోకుండా,రైతు నష్టపోతే నష్టపరిహారం చెల్లించకుండా ఎమ్మెస్పీ లకు ఊడిగం చేయడం,రైతు వ్యతిరేక చర్యలకు దిగడం దేశ రైతాంగం,కార్మిక వర్గం పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం మంకయ్య,ఎర్ర మల్లేష్, ఉప్పుంతల మల్లేష్, కొంగరి సాయిరాం,గడ్డం యాదగిరి, బరిగే రాములు,గొర్రెంకల అంజయ్య,కల్వకుంట్ల బాలరాజు,రచ్చ నరసింహులు,రచ్చ బాలయ్య,చక్రాల నరేందర్, బొట్టు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




## హరే రామ నామ జప యజ్ఞం

*రాజాపేట, ఆగస్టు 11 (ప్రభాతవార్త)*

రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత అతి పురాతనమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మర్కుక్ శ్రీ బావానంద స్వామి వారి ఆశీస్సులతో సోమవారం రాత్రి హరే రామ నామ జప యజ్ఞ కార్యక్రమం జరిగింది. ఆలయ శాశ్వత అధ్య గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మొదటగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. హరే రామ నామ జప యజ్ఞం అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ చేశారు. రాజపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం మంజుల దంపతులు వారి కుటుంబ సభ్యులు ప్రసాద దాతగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, ఆడేపు శేఖర్, గౌటె బాలరాజు, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, కోసూరు భిక్షపతి, ఆనందం,భద్రయ్య తదితరులున్నారు.

## భవిత సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

*తుర్కపల్లి ఆగస్టు 11 (ప్రభాత వార్త)*



తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో భవిత సెంటర్ భవన నిర్మాణానికి మండల విద్యాధికారి మాలతి శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జే అరుణ,ఇంజనీర్ అమరేందర్ రెడ్డి,భవిత ఉపాధ్యాయురాలు సరళ,మీనా,రమేష్,కంప్యూటర్ ఆపరేటర్ డీ. శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఈనెల 13న ప్రభుత్వ భవనాలు ప్రారంభోత్సవం

*రాజపేట ఆగస్టు 11 (ప్రభాతవార్త)*

రాజపేట మండలం రేణిగుంట పిఎసిఎస్ కార్యాలయము, రైతు సేవ భవనంలో ఈనెల 13వ తేదీన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. దాదాపు కోటి రూపాయల తో రెండు భవనాలను నిర్మించారు. రైతులకు మరింత సేవలు అందించేందుకు పక్కాభవనాలు దోహదపడతాయని చైర్మన్ భాస్కర్ రెడ్డి అన్నారు.

## సిపిఐ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

*రాజాపేట ఆగస్టు 11 (ప్రభాతవార్త)*



ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ నాల్గవ రాష్ట్ర మహా సభల పోస్టర్ ఆవిష్కరణ సోమవారం రాజాపేటలో చేశారు. పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అయిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కూడా నాలుగో మహాసభ జరుపుకుంటూ, ఈ మహాసభ మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో జరుగుతున్నదని, ఈ మహాసభలకు రాజాపేట మండలం నుండి పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటున్నారని రాజపేట మండలం సిపిఐ శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తెలిపారు. ఈ మహాసభ సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరించారు. కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలలో భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసిందని, ఎన్నో ఫలితాలు సాధించింది పేదలకు అండగా నిలబడి భూమి కోసం ముక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం చేసినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కి పార్టీకి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గం సభ్యులు చిగుర్ల లింగం, సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు మూలపోచయ్య, బుగ్గ కొమురయ్య, కల్ల నర్సింహులు, గడ్డం కిష్టయ్య, బచ్చల నరసింహులు, దయ్యాల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ టాబ్లెట్లను సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి, ఆగస్టు 11 (ప్రభాత వార్త)*

ఆల్బెండజోల్ టాబ్లెట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి డాక్టర్ రుచిరారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పి హెచ్ ఎం బిస్మిల్లాబి, ఎంపీహెచ్ఏ జానీ పాషా ,సునీల్, ఏఎన్ఎం సుహాసిని, ఆశా వర్కర్లు వరమ్మ ,వరలక్ష్మి, పీ ఎస్ సి సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ

*మోటకొండూర్ ఆగస్టు 11 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే 40 మంది విద్యార్థిని విద్యార్థులకు బీస నిర్మలమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుమారుడు బీస కృష్ణంరాజు స్పోర్ట్స్ డ్రెస్సులు సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ డ్రెస్ దాత బీస కృష్ణంరాజు భార్గవి లను ఎం ఈ ఓ కేతిరెడ్డి రఘు రాంరెడ్డి ,ప్రధానోపాధ్యాయులు కె.సోమయ్య ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ ,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాయిని రామచంద్రా రెడ్డి,మాజీ ఎం పీ టీ సీ జ్యోతిలక్ష్మి, స్వామి,వి ఓ ఎ తామసమ్మ, రేగొండ రాంబాబు,గొర్ల రాజు,కోల నరసింహులు, వంగ రమేష్,రంగు మహేష్,గంగారపు నరేష్,మల్లం కృష్ణ,తోట్టే కృష్ణ,బత్తుల మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వతహాగా రోడ్డు మరమ్మత్తులు చేసిన పోలీసులు

*తుర్కపల్లి, ఆగస్టు 11 (ప్రభాతవార్త)*



తుర్కపల్లి మండలం జేతీరామ్ తండా కాల్వ వద్ద నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి 161 ఏ ఏ రోడ్డు నందు ఏర్పడిన గుంతలను తుర్కపల్లి పోలీసులు తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి గుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తకియోద్దీన్ పోలీసులు రవి నాయక్, ఆంజనేయులు, పాల్గొన్నారు

## నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ

*రాజాపేట ఆగస్టు 11 (ప్రభాతవార్త)*

రాజపేట మండలంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ కళాశాల 01, గవర్నమెంట్ పాఠశాలలు 39 , ప్రైవేట్ పాఠశాలలు 5, అంగన్వాడి సెంటర్లు 42 ఉండగా, బాల బాలికల కు అంగన్వాడీ పిల్లలకు ఆల్బెండజోల్ 400ఎంజి టాబ్లెట్ వేయించారు. అందుబాటులో లేని బాల బాలికలు ఎవరైనా ఉన్నట్లయితే వారికి 18 తేదీ రోజున మాప్ అప్ డే ఉంటుందని ఆ రోజు తప్పనిసరిగా పిల్లల కు ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్. ప్రవీణ్ కుమార్ రాజపేట బాలుర హాస్టల్ లో వంట గది, వండిన ఆహారాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ప్రేమలత పి హెచ్ ఎన్, హెచ్ ఈ ఓ భిక్య నాయక్ , ఎం.ఎలా హెచ్ ఓ , హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్ సిస్టర్స్, ఆశాలు, పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ పై అవగాహన ర్యాలీ

*హుజూర్ నగర్ రూరల్ ,ఆగస్టు 11, (ప్రభాతవార్త)*

నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి , ప్రాథమిక, ఉన్నత పాఠశాలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మాత్రలను మింగించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ తెలియజేశారు. లింగగిరి గ్రామంలో నులిపురుగుల నివారణ పై పై అవగాహన కలిగించేందుకు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలలో నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని, చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడుతారనీ ,ఆకలి మందగిస్తుందని అన్నారు. 18న మాపప్ డే కార్యక్రమం ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని వారికి మింగించనున్నట్లు తెలిపారు .

## కోర్టు ధిక్కారంపై 15 మందిపై కేసు నమోదు

*... రాజాపేట, ఆగస్టు 11 (ప్రభాతవార్త)*

కోర్టుధికారం పై 15 మందిపై కేసు నమోదు అయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజాపేట మండలంజాల గ్రామములో 15 మందిపై కోర్టు ధిక్కరణ కింద కేసు నమోదు రాజాపేట పోలీస్ స్టేషన్ లో జరిగింది. మొగిలి కిష్టయ్య ఇంటి పక్కన స్థలం లో అక్రమంగా రోడ్డు వేయుట గురించి కోర్టు (ఐ. ఎ 237/2525) కేసు లో కిష్టయ్య కి ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ జాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మొగిలి ఇస్తారీ,తాజా మాజీ ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు,కే.బాలరెడ్డి,కే.మల్లారెడ్డి, జి. రామచంద్రరెడ్డి, కే. నరసింహా రెడ్డి పి. సత్తి రెడ్డి ఎం. ధనలక్ష్మి, ఎం. నరసింహులు, టీ. విజయ బాయ్, మునిగంటి వెంకటేష్, గ్రామ సిబ్బంది కే.నర్సింహులు (కారోబర్), స్వీపర్ మల్లయ్య, బుచ్చిరాములు పై కోర్టు ధిక్కరణ కింద హౌస్ ట్రెస్పాస్ కేసు నమోదైంది.

# జాతీయ నులి పురుగుల నివారణకు ర్యాలి

*తిరుమలగిరి ఆగస్టు 11 ప్రభాతవార్త.*

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల తిరుమలగిరి (నాగారం) లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్వాలి నిర్వహించి,మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మరియు ,జూనియర్ కాలేజ్ లోని 1 నుండీ 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండ జోల్ 400 గ్రాముల మాత్రల పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి . డాక్టర్ లీ. వందన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఉంచుకోవాలని మల విసర్జన వెళ్లి వచ్చిన తరువాత, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని ఆమె సూచించారు అంతేకాకుండా భోజనం చేసే సమయంలో చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, టాయిలెట్ కు వెళ్ళేటప్పుడు,మట్టిలో ఆడేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలని, శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల బారిన పడినట్లైతే



రక్త హీనతతో తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. ఈ ఆల్బెండ జోల్ 400 మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర,2 నుండి 19 సంవత్సరాల పిల్లలు పూర్తి మాత్రలు తిసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. సునీత సూపర్ వైజర్ స్వరూపకుమారి, హెల్త్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, పి.విజయ్,లీ. రమాదేవి ఏఎన్ఎం ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం

*.సూర్యాపేట ,ఆగస్టు 11, ప్రభాతవార్త:*

వ్యవసాయ మార్కెట్ సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 58 సంవత్సరాలు దాటిన కార్మికులను తిరిగి పనులలో తీసుకోవద్దని నిబంధన ఉన్నప్పటికీ వారిని తిరిగి పనులు చేసుకునేలా అవకాశం కల్పించాలని జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు విన్నవించినట్లు తెలిపారు.త్వరలో ఈ అంశంపై సానుకూల సమాచారం రానున్నట్లు తెలిపారు.యార్డులో పనిచేస్తున్న మహిళలకు మరుగుదొడ్లు, కార్మికులకు విశ్రాంతి గదులను ఏర్పాటు చేసేందుకు పాలకవర్గం తీర్మానం చేశారని తెలిపారు. దడువాయిలకు గుర్తింపు కార్డులు అందజేసే విషయంపై త్వరలోనే కమిటీ



నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అనంతరం యార్డులో పనిచేస్తున్న 875 మంది కార్మికులకు దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దీన్ (ముక్రం), మార్కెట్ డైరెక్టర్లు ధారవత్ వీరన్న నాయక్, ఆర్తి కేశవులు, దాసరి తిరుమలరావు, మెడిమేలపు దామోదర్ రెడ్డి, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, గోపగాని పెద్ద వెంకన్న, చిన్నోజు నర్సింహ రావు, అబ్దుల్ కరీం, వుప్పల సత్యనారాయణ, మార్కెట్ సిబ్బంది, దాడువాయిలు, హమాలీలను, అడితి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బండాజోలు మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలీ

*సూర్యాపేట, ఆగస్టు11, ప్రభాతవార్త:*

పిల్లలకు తప్పకుండ ఆల్బండాజోలు మాత్రలు వేయించాలని అదనపు కలెక్టర్ పి.రామ్ బాబు కోరారు.సోమవారం ఆయన బాలెంల సోషల్ వెల్ఫేర్ స్కూల్ మరియు డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను తినిపించారు.అల్బెన్డజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనత రాకుండా పిల్లలలో మెరుగైన మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం అన్ని గవర్నమెంట్, ప్రైవేట్ అన్ని అంగన్వాడీ స్కూల్స్ లో నిర్వహించడం జరుగుతుందని, దగ్గర్లోని స్కూల్స్ లో ఆల్బండాజోలు మాత్రలు వేయించాలని అయన కోరారు. జిల్లా వ్యాప్తంగా 204578 మంది కి ఆల్బండాజోలు మాత్రలు వేయనున్నట్లు తెలియజేసారు.



ఎవరైనా మాత్రలు వేసుకోవడం తప్పిపోతే అలాంటి వారు ఈ నెల 18వ తేదీన మొప్అప్ డే రోజు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారి డా. చంద్రశేఖర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. కోటి రత్నం, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. నీలా, స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ, కాసరాబాద్ వైద్యధికారి డా. స్రవంతి, బాలెంల పల్లెదావఖానా వైద్యుడు డా. మణిరత్నం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ధనమ్మ, పి హెచ్ ఎన్ సైదమ్మా, హెచ్ ఎస్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ఆదిలోనే "నులి"పేస్తే సరి

*పెన్ పహాడ్, ఆగస్టు 11( ప్రభాత వార్త )*



ఆదిలోనే నులిపురుగులను నులిపేస్తే పిల్లలు ఆరోగ్యమంతమైన జీవనం కొనసాగించవచ్చని మండల తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినం సందర్భంగా పెన్ పహాడ్ మండల కేంద్రంలో ర్యాలి నిర్వహించి,మండల పరిధిలోని,1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండ జోల్ 400 మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ యందు పాల్గొని మాత్రలు పంపిణీ చేశారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తీ గత, పరిసరాల పరిశుభ్రత, మల విసర్జన వెళ్లి వచ్చిన తరువాత, భోజనం చేసే సమయంలో చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని,మట్టిలో ఆటలు ఆడేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలని, శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల బారిన పడినట్లైతే రక్త హీనత బారినపడి తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. ఈ ఆల్బెండ జోల్ 400 మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1 నుండి 2 సంవత్సరాల సగం మాత్ర,2 నుండి 19 సంవత్సరాల పిల్లలు పూర్తి మాత్రలు తిసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ధరావత్ లాలూనాయక్,మండల అభివృద్ధి అధికారి జానయ్య, మండల విద్యాధికారి రవి సామాజిక అరోగ్య అధికారి అనంతలక్ష్మి, హెడ్ మాస్టర్ కృష్ణప్రసాద్,ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న , హెల్త్ సూపర్వైజర్లు వెంకయ్య పూలమ్మ హెల్త్ అసిస్టెంట్లు వీరమ్మ వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నివారణ

*మోతె.. ఆగస్టు 11(ప్రభాత వార్త.*



.ఆల్బెండజోల్ మాత్రలతోనేనులి పురుగుల నివారణ సాధ్యమని, 19 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ మాత్రలను వాడాలని వైద్యాధికారి యశ్వంత్ సూచించారు. సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మోతె మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి 1నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర ,2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు మాత్రమే సూచించారు. మండల పరిధిలోని ఆయా అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఎంఈఓ గోపాలరావు, డాక్టర్ బిందు,పి హెచ్ ఎన్ జయలక్ష్మి, సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఎన్ఎస్ బి ఎస్ అర్హులు అప్లై చేసుకోవాలి

*తిరుమలగిరి ఆగస్టు 11 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంకేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ కుటుంభ ప్రయోజన పథకం ( ఎన్ ఎస్ బి యెస్ ) కింద అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన తిరుమలగిరి మండల తాసిల్దార్ బి మీ హరి ప్రసాద్ తహశీల్దార కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్ ఎస్ బి యెస్ కింద దరఖాస్తు చేసుకునేవారు 18 నుండ 59 సంవత్సరాల వయస్సు 12.04.2017 తర్వాత భర్త మరణించిన స్త్రీలకు కేంద్ర ప్రభుత్వం నుండి నుండి రూ.20 వేల రూపాయలు నగదు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. లబ్ధి పొందేవారు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్, కుల సర్టిపికెట్స్, భర్త మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఎకౌంటు జిరాక్సు లు, ఏ.పి.ఎం. వద్ద నుండి ఎన్ ఓ సి, నోటరీ, పాస్ ఫోటోలను జతపరచిన తరువాత ధరఖాస్తును తహశీల్దార్ కార్యాలయంలో అందజేసి ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన తాసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి వాటికి మధ్యవర్తులను ఎవరిని ఆశ్రయించవద్దని ఆయన తెలిపారు ఎలాంటి సమస్యలు ఉన్న తన వద్దకు నేరుగా వచ్చి సంప్రదించాలని ఆయన సూచించారు కులధృవీకరణ మరియు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఆయన సూచించారు నేరుగా తాసిల్దార్ కార్యాలయంకు వచ్చి అప్లై చేసుకొని మీరే పొందవచ్చునని ఆయన సూచించారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

*మోతె ఆగస్టు 11 ప్రభాత వార్త*



శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో ముత్యాలమ్మకు ప్రతీ ఏడు నిర్వహించే వార్షిక గ్రామ బోనాలను గ్రామస్థులు సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారులు, యువతులు ,మహిళలు, బోనాలు తలపై ఎత్తుకొని వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరిపెల్లి విక్రమ్, నరసయ్య ,సతీష్,సైదులు ,విజయ్, గ్రామ పెద్దలు ,యువకులు, మహిళలు ,చిన్నారులు,తదితరులు, పాల్గొన్నారు

# తిరంగా ర్యాలి నిర్వహించాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ సూర్యాపేట నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా హర్ ఘర్ తిరంగా యాత్ర లో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ లో తమ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలన్నారు.. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రతి పోలింగ్ బూత్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం నియోజకవర్గ కేంద్రంలో తిరంగా యాత్ర నిర్వహించాలన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందన్నారు.....ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కీషన్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా సీనియర్ నాయకులు రంగరాజు రుక్మారావు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు



# నులి పురుగుల రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

**చౌటుప్పల్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

నులి పురుగు రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డా॥యశోద, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి కోరారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల,కెజిబివి బాలికల పాఠశాలల్లో సోమవారం బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల నుంచి ఆడుకునే సమయంలో, మట్టిలో చేతులు పెట్టిన సమయంలో చిన్న





చిన్న పురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు. ఆల్బెండజోల్ మాత్రలతో లోనికి వెళ్లిన పురుగులను నిర్మూలించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆహారం తీసుకునే ముందు కాళ్లు, చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. 1-19 ఏళ్ల మధ్య వయస్సు గల ప్రతి ఒక్కరు ఈ మాత్రలు తీసుకుని నులి పురుగుల నిర్మూలనకు సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి గురుకుల వసతి గృహంలో పర్యటించి బాలికలకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను తెలుసుకున్నారు. పాఠశాల, కళాశాలలో మొత్తం 650 మంది విద్యార్థినీలకు పారిశుద్య కార్మికులు ఒక్కరే ఉన్నారని ప్రిన్సిపల్ స్మిత కమిషనర్‌కు వివరించారు. సిఎస్ఆర్ నిధుల నుంచి అదనంగా పారిశుద్య కార్మికులను నియమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి డా॥కాటం రాజు, డా॥సంపత్‌కుమార్, డా॥జయంత్, డా॥నరేష్, డా॥శివకుమార్, డా॥సౌజన్య, ఎంఎల్‌హెచ్‌పిలు పారిజాత, ప్రణతి, జ్యోతి, అన్నపూర్ణ, రజిత, ఎంఎల్‌హెచ్‌పిలు మనోహర్, సిహెచ్ఓ సత్యనారాయణ, హెచ్ఈఓ శశికళ, పిహెచ్ఎన్ ఝాన్సీ, హెచ్ఎస్, ఎంపిహెచ్ఎలు, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

# రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే అర్హత చల్లమల్లకు లేదు

కాంగ్రెస్ మండల కమిటీ

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త**



పదవుల కోసం పాకులాడే వ్యక్తిత్వం రాజగోపాల్‌రెడ్డిది కాదని, అతడిపై చల్లమల్ల కృష్ణారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు ఘాటుగా హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం చల్లమల్ల కృష్ణారెడ్డి ఈ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రాజగోపాల్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. కోమటిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాజగోపాల్‌రెడ్డి గురించి మాట్లాడే ముందు అతడి వ్యక్తిత్వం, తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి చేస్తున్న కృషిని తెలుసుకుని మాట్లాడాలన్నారు. నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధిపై సమీక్షలు చేస్తూ పేద ప్రజలకు విద్యా, వైద్యం తదితర సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న ఘనత రాజగోపాల్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇంతటి మహోన్నత వ్యక్తిపై చల్లమల్ల వ్యాఖ్యలు అనాలోచితమన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలోనే ఈ ప్రాంత ప్రజల్లోకి వచ్చావని, రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. మొదటగా మీ ఊరు అయిన మర్రిగూడలో వార్డు సభ్యునిగా గెలిచి చూపాలన్నారు. ప్యాపాషూట్‌గా వచ్చిన నీకు రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాదని మరోసారి హెచ్చరిస్తూ అనుచిత వ్యాఖ్యలను బే షరతుగా వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీను నాయక్, దోనూరి జైపాల్‌రెడ్డి, మందుగుల బాలకృష్ణ, కరంటోతు భిక్షపతి నాయక్, ఉప్పల లింగస్వామి, జక్కిడి చంద్రారెడ్డి, కొనరెడ్డి నర్సింహా, కత్తుల లక్ష్మయ్య, స్వామి తదితరులున్నారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**చిట్యాల రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త**

:నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ పి. లక్ష్మి పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థులతో పాటు గ్రామంలోని పలువురు చిన్నారులకు జాతీయ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ఏఎన్ఎం శ్రీపాద సరస్వతీ తో కలిసి సోమవారం ప్రారంభించి, విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో నులి పురుగులు ఉంటే ఆల్బెండజోల్ మాత్రల ద్వారా



నశిస్తాయని తెలిపారు. గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు మాత్రలను వేశామని, ఇప్పటి వరకు మాత్రలు అందని వారికి ఈ నెల 18న మాప్ అప్ రౌండ్ ద్వారా అందిస్తామని తెలిపారు. నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత ఉంటుందని, ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆశాకార్యకర్తలు కొత్త సంతోష, షేక్ మున్నీ, ఆవుల సునీత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి

**కట్టంగూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త,**

డివైఎఫ్ఐ కట్టంగూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల తహశీల్దార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి సుధాకర్ మాట్లాడుతూ కట్టంగూరు రెవెన్యూ డిపార్ట్మెంట్ గ్రామాల వారిగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వారు తీసుకున్న భూభారతి సమస్యల దరఖాస్తులను నెలలు గడుస్తున్నా పరిశీలించడం లేదని, వాటిని త్వరగా న్యాయబద్ధంగా పరిశీలించి పరిష్కరించగలరని డిమాండ్ చేశారు. అదేవిధంగా కట్టంగూరు మండల పరిధిలో అన్ని గ్రామాల నుంచి వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తులు సుమారుగా కొన్ని నెలలు గడుస్తున్నా కూడా పరిశీలించకుండా ముందుగా ఇచ్చిన అప్లికేషన్స్ కంటే వెనకకి ఇచ్చిన అప్లికేషన్స్ త్వరగా రేషన్ కార్డులు వస్తున్నటువంటి పరిస్థితి ఉంది అక్కడ ఉన్న లోటుపాట్లను పరిశీలించి త్వరగా రేషన్ కార్డులను మంజూరు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గంట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు




# ట్రిపుల్ ఆర్ భూ బాధిత రైతులకు అండగా ఉంటా

**చౌటుప్పల్, ఆగస్టు 11 ప్రభాతవార్త**



ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు సహాయం చేస్తానని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచంద్రరావు అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి సహకారంతో ట్రిపుల్‌ఆర్ బాధిత రైతులు జాల వెంకటేష్ యాదవ్, నాగవెల్లి దశరథగౌడ్‌లు రామచంద్రరావును కలిసి సమస్యలను విన్నవించారు. గతంలో కేంద్ర మంత్రి నితిన్ ఘట్కరిని కలిసి సమస్యలను విన్నవించగా బాధిత రైతులకు అండగా ఉంటామని అన్నారని తమకు హామీ ఇచ్చారన్నారు. అదే విధంగా గత ఎన్నికల ముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిలతో సహా ప్రియాంకగాంధీ సమక్షంలో ట్రిపుల్ ఆర్ రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేడు విస్మరించారని, కనీసం రైతులకు అపాయింట్‌మెంట్ సైతం ఇవ్వడం లేదన్నారు. మరోసారి కేంద్ర మంత్రి ఘట్కరిని కలిసి విన్నవించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన రామచంద్రరావు అందుకు అవసరమైన చర్యలు తీకుని రైతుల పక్షాన ఉంటామని తెలిపినట్లు వెంకటేష్ యాదవ్, దశరథగౌడ్‌లు విలేకర్లకు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**చౌటుప్పల్, ఆగస్టు 11 ప్రభాతవార్త**



ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా వైద్యులు పాటుపడాలని మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చిన్నకొండూరు రోడ్డులోకి మార్చిన ప్రియాంక ఆస్పత్రిని మార్కెట్ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డితో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన ఆస్పత్రి నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, సీతారామచంద్ర స్వామి దేవాలయ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, బడుగు లక్ష్మయ్య, ఊడుగు మల్లేశంగౌడ్, ఆవుల ఏసు, డా॥శ్వేతా ప్రియాంక, డా॥సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, ఆగస్టు 11 ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ నిరంతర ఉద్యమాలను నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 19 నుంచి 22 వరకు హైద్రాబాద్‌లో నిర్వహించే సిపిఐ రాష్ట్ర 4వ మహసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆయన స్థానిక ఆర్టీసి బస్టాండ్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, రైతు కూలీలు, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిరంతర ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, కలకొండ సంజీవ, బద్దుల సుధాకర్ యాదవ్, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేశం, గౌండి నర్సింహా, బోయ మంకులు, దాసరి అంజయ్య, నీల భిక్షపతి, బెదరకోట యాదయ్య, దాసరి యాదయ్య, ఉబ్బు దర్శన్, దాసరి కృష్ణ తదితరులున్నారు.

## పేదల పెన్నిధి .. సీఎం సహాయనిధి..

*మోతె.. ఆగష్టు 11 ప్రభాత వార్త.*

.ఆపదలో ఉన్న పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న పేదల పెన్నిధి సీఎం సహాయ నిధి పథకమని కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూ. 21,26,000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను అందించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించడమే కాకుండా ఆరోగ్యశ్రీ లేనివారికి సైతం అత్యవసర చికిత్స కోసం ఎల్వోసీలు, సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులతో ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



కీసర సంతోష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పి. పుల్లారావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు , లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ..



*.నూతనకల్.. ఆగష్టు 11 ప్రభాతవార్త.*

.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలి నిర్వహించి,మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని 1 నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థులకు ఆల్బెండ జోల్ 400 ఎంజి మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సందీప్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత పాటించడంతోపాటు, పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించాలని, కాలకృత్యాలకు వెళ్లి వచ్చిన తర్వాత,భోజనం చేసే ముందు సబ్బుతో చేతులను బాగా రుద్ది శుభ్రంగా కడగాలని, మట్టిలో ఆడేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలని,శుభ్రమైన నీరు,ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.నులిపురుగుల బారిన పడినట్లైతే రక్త హీనత బారిన పడి తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు.ఈ ఆల్బెండ జోల్ మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1 నుండి 2 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు సగం మాత్ర,2 నుండి 19 సంవత్సరాల పిల్లలు పూర్తి మాత్రలు వేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారి రాములు నాయక్, సిహెచ్ఓ చరణ్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ వంశీరాజ్,ఎంపీఓ శశికళ, ఎం ఎల్ హెచ్ పి సుమాంజలి హెచ్ ఎస్ చిన్ని, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు,ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట అగ్రికల్చరల్ ట్రేడర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్ని క



*సూర్యాపేట టౌన్, ఆగష్టు 11, ప్రభాతవార్త:*

అగ్రికల్చరల్ ట్రేడర్స్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో గల అగ్రికల్చరల్ ట్రేడర్స్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట అగ్రికల్చరల్ ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా చల్లా సత్యనారాయణ 1 వ ఉపాధ్యక్షులుగా ముప్పారపు నాగేశ్వరరావు 2 వ ఉపాధ్యక్షులుగా మాడుగుల నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా దేవీ రెడ్డి జానకి రామ్ రెడ్డి సహాయ కార్యదర్శిగా కందిమల్ల సత్యనారాయణ కోశాధికారిగా పాలవరపు శ్రీనివాసులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## యాదవ్ అమరవీరుల యాత్రను విజయవంతం చేయాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 11, ప్రభాతవార్త*



:పట్టణంలోని యాదవ్ అమరవీరుల రేజ్లాంగ్ రజ్ కలశ యాత్రను విజయవంతం చేయాలని శ్రీకృష్ణ సేవ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రామూర్తి యాదవ్, అఖిల భారత్ యాదవ్ మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్ అన్నారు. సోమవారం సూర్యాపేట లోని అఖిల భారత యాదవ్ మహాసభ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 13న ఉదయం 10 గంటలకు సూర్యాపేట కు రెజంగ్లా రజ్ కలశ్ యాత్ర వస్తుందని తెలిపారు. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న కనకదుర్గమ్మ దేవాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై పాత బస్టాండ్ మీదుగా పొట్టి శ్రీరాములు సెంటర్, శంకర్ విలాస్ నుండి యాత్ర సాగి జ్యోతిరావు పూలె విగ్రహం వద్ద సమావేశం ఉంటుందన్నారు. యాదవ్ లు భారీ గా తరలిరావాలని పిలుపు నిచ్చారు. 1962 భారత్ చైనా యుద్ధం లో 114 మంది యాదవ్ (అహిర్ )లు అమరులు అయ్యారు. వీరి త్యాగం మర్చిపోలేమన్నారు. అహిర్ రెజిమెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో లో అఖిల భారత యాదవ మహాసభ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తూము వెంకన్న యాదవ్ పెద్ద గట్టు చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, వజ్జ వీరయ్యయాదవ్, గొడ్డేటి సైదులు యాదవ్, కోడి సైదులు యాదవ్, వేల్పుల లింగయ్య యాదవ్, నాగయ్య యాదవ్, సుంకర బోయిన వెంకన్న యాదవ్, బడుగుల సైదులు యాదవ్, బూడిగే మల్లేష్ యాదవ్, వేల్పుల రవీందర్ యాదవ్, కంచు గట్ల జానయ్య యాదవ్, గిరి యాదవ్, వెంకన్న యాదవ్ బండారు మలేష్ యాదవ్ కుర్ర సైదులు యాదవ్ కుర్ర నర్సయ్య ఉగ్గం బిక్షం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే ఆపాలి

*తుంగతుర్తి. ఆగష్టు 11. ప్రభాతవా*

గోదావరి పై అక్రమంగా నిర్మిస్తున్నబనకచర్లప్రాజెక్ట్ ను వెంటనే ఆపే విధంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టి కృష్ణ,గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను కాపాడాలిని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బనకచర్ల ప్రాజెక్టును ఆపాలని తుంగతుర్తి ప్రాంతానికి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూతుంగతుర్తి ప్రాంతా నికి సకాలంలో సరియైన వర్షాలు కురువక పోవడంతో చెరువులు.. కుంటలు.. పూర్తిగా నిండక పోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయి రైతంగాం ఇబ్బందులకు గురౌతు. అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసం జరిగిందని అన్ని వర్గాల ప్రజలు వాపోతున్నారని అన్నారు. ముఖ్య మంత్రి ఎన్ని ఉపాయాలు పన్నిన ప్రజలు నమ్మే స్థితి లో లేరని అన్నారు.అందుకే రానున్న స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో



మండల నాయకులు దొంగరి శ్రీనివాస్ తునికి సాయిలు, కడారి దాసు ,మట్టిపెల్లి వెంకట్, గోపగాని రమేష్ ,దూదిగాని లింగయ్య,బర్ల సోమన్న, గాజుల యాదగిరి,బూక్య ధర్మ, యాకూ నాయక్ ,దశరద నాయక్ ,పూర్ణ నాయక్, కొండగడుపుల నాగయ్య,తునికి లక్ష్మి ్ర ,బోయిని భాస్కర్ ,గోపగాని వెంకన్న ,శంకర్ నాయక్, కళ్యాణ్ ,పోలేపాక పరమేష్ ,కేశవరెడ్డి, తూం బిక్షం, అకారపు భాస్కర్ ,జటంగి రవి, వెంకట్ నర్సు,చింతకుంట్ల సురేష్ ,మనోజ్, షేక్ జూనీ తో పాటు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ కంఠ భూమిలో క్రీడాస్థలం గానే కొనసాగించాలి

*బీబీనగర్, ఆగష్టు 11 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని గ్రామ కంఠం భూమిలో గల ఆటో స్థలాన్ని గ్రామపంచాయతీ ఆధీనంలో కొనసాగిస్తూ క్రీడా విద్య సాంస్కృతిక కార్యక్రమాల కోసం అభివృద్ధి పరచాలని రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. గ్రామ కంఠభూమిలో కేవలం ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలను మాత్రమే కొనసాగించాలని, ఇలాంటి నూతన నిర్మాణాలు చేపట్టొద్దని, పాడైపోయిన ప్రభుత్వ భవనాలు వినియోగం లేని నిర్మాణాలు తొలగించాలని కోరారు. గ్రామ కంఠ భూమిని శాశ్వతంగా క్రీడా ప్రాంగణం విద్య, సాంస్కృతిక కార్యక్రమాలకు మాత్రమే వాడుకునేలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజాల సదానంద గౌడ్, సామ మల్లారెడ్డి, టం టం గణేష్, బింగి చంద్రశేఖర్, మమత తదితరులు ఉన్నారు.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్యం

*బీబీనగర్, ఆగష్టు 11 ప్రభాతవాం ప్రభాతవార్త:*



_జాతీయ నులి పురుగుల దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను పంపించేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ 119 ఏళ్ల వయసున్న పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని అన్నారు. పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగేలా చూసుకోవాలని అన్నారు. మానవ పేగులో జీవించే పేగు పురుగులతో కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్క చిన్నపిల్లలకు మాత్రలు ఊహించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోనిక రెడ్డి, రమేష్ నాయక్, ఆరోగ్యమ్మ, శాంతకుమారి, పద్మజ, వసంత, ఆనంద తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొనమడుగు అంగన్వాడికి కేంద్రాలలో సోమవారం పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యావ వెంకటేష్, ఆశ వర్కర్ పంజాల లావణ్య, పి. సరిత కె. బాలమని సునీత అంగన్వాడి టీచర్లు. ఎ. శోభారాణి, రహీమున్నీసా బేగం, అమల, అనుష తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా హరికృ

*బీబీనగర్, ఆగష్టు 11 ప్రభాతవార్త:*

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ప్రత్యేక అధికారిగా జిల్లా సివిల్ సప్లయి అధికారి డి. హరికృష్ణ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రత్యేక అధికారిగా పని చేసిన కె. సుభాషిని బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధిలో అధికారులు, ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండెంట్ హరి శివకుమార్, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# నులిపురుగులను నూరు శాతం నిర్మూలించాలి

## జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు




భువనగిరి ,ఆగస్టు 11 ప్రభాతవార్త : విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులి పురుగులను నిర్మూలించడంలో ఆల్బెండజోల్ టాబ్లెట్ ఎంత గానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. సోమవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడతారని ,వీటిని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. పిల్లల పొట్టల్లో నులి పురుగులు చేరితే రక్తహీనత, ఆకలి మందగించడం, విరోచనాలు, బరువు తగ్గడం సమస్యలు లాంటివి ఎదురవుతాయని.. వీటిని నివారించేందుకు గాను 19 సంవత్సరాల వరకు పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వేసుకోవాలని కలెక్టర్ అన్నారు. అపరిశుభ్రత వల్లే నులిపురుగులు సంక్రమిస్తాయని చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలని,పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఆల్బెండజోల్ మాత్రలు వాడటం వల్ల కడుపు లో నులిపురుగులు తగ్గిపోతాయని అన్నారు.జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. మనోహర్ మాట్లాడుతూ, నులిపురుగుల నిర్మూలనలో జిల్లావ్యాప్తంగా నులిపురుగుల దినోత్సవం జరుపుకుంటున్నమన్నారు. పిల్లల పొట్టలో నులిపురుగులు చేరితే రక్తహీనత ఆకలి మందగించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి రామకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన పారిశుధ్య కార్మికులు

### రెండు నెలల వేతనం చెల్లించమని ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్,కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పారిశుద్ధ కార్మికులు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 11 నందికొండ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఆరోగ్య సంరక్షణ సమావేశం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో, నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నందికొండ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు జిల్లా కలెక్టర్ మూడు నెలల జీతాలు మరియు రెండు సంవత్సరాల ఎంపాయీస్ ప్రొవిడెంట్, ఈఎస్ఐ, లు,రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి,రెండు నెల వేతనాలు,14వ ఆర్థిక సంఘం నిధులనుంచి విడుదల చేయాలని, అదనపు కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు,రెండు నెలల జీతాలు విడుదల చేయడంతో పారిశుధ్య కార్మికులు కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో చేను, అనురావెంకటమ్మ, ఎస్కే జానీ,రామ్ సాయి, వెంకట్ రెడ్డి,లక్ష్మణ్,లక్ష్మి పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




## జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

భువనగిరి రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త: అధికారులు గ్రామీణ మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదిగేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో మహిళా సంఘాల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కరరావు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో లేకుండా మిగిలిన అర్హత కలిగిన వృద్ధ మహిళలు, దివ్యాంగులు, 15–18 సంవత్సరాల వయస్సు గల బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్చే విధానం, ప్రయోజనాలు, ప్రభుత్వ పథకాల అనుసంధానం గురించి అవగాహన కల్పించారు.ప్రభుత్వం ప్రకటించిన "ఇందిరా మహిళా శక్తి" విధానంలో భాగంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి, మహిళలను ఆర్థికంగా శక్తివంతం చేయడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ మిషన్ లక్ష్యాలను, ప్రాధాన్యతను వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఓ కోట జంగా రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శి పల్లవి, కోశాధికారి అలివేల, డీపీఎం లు, ఎపిఎం లు, సిసి లు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్గొండ. ప్రభాతవార్త .ఆగస్టు 11 ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

భువనగిరి ఆగస్టు 11 ప్రభాతవార్త: ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 45 అర్జీలను, జిల్లా కలెక్టర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 30,జిల్లా పంచాయతీ 4, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2, సంక్షేమ శాఖ , ఎస్సీ కార్పొరేషన్, వైద్య, మున్సిపాలిటీ, రోడ్లు!! భవనాలు మత్య, గ్రౌండ్ వాటర్, మైనింగ్, వ్యవసాయ, శాఖలకు ఒక్కొకటి చొప్పున ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలి

## జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 11




జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీలు, వారికి ఎదురయ్యే సమస్యలు, పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తిస్తే ఎదురయ్యే సమస్యలు,కుటుంబ తరుపున సమస్యల పై అడిగి తెలుసుకోనీ SHE leads - NALGONDA believes అనే నినాదం తో నూతన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సిబ్బంది పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్, CCTNS, టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం, బ్లూ కోల్ట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. మహిళా సిబ్బంది కి సెల్ఫ్ డిఫెన్స్ పైన శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు.ఈ సమావేశం తిలోక్ మోనిక , అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్.బి సీఐ రాము, జూశిలీ డి. కరుణాకర్, శి. సంతోష్,సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

# నులిపురుగులతో పిల్లల్లో ఎదుగుదల లోపం

**.. వైద్యాధికారి వేణుగోపాల్‌నాయక్**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 11 ప్రభాతవార్త*

ఎదిగే పిల్లల్లో నులి పురుగులవల్ల ఎదుగుదలతోపాటు అనేక రోగాలబారిన పడే అవకాశం ఉందని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ అన్నా రు. సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు ప్రాథ మిక, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న పి ల్లల నుంచి 19 సంవత్సరాల వరకు పిల్లలో నులి పురుగులు ఏర్పడినపుడు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ఇవి మనం తినే ఆహారం ద్వారా ప్రేగుల్లో చేరి రక్తానికి చేరాల్సిన పోషకాలు అందకుండా పూర్తిగా తినేస్తాయని దీనివల్ల ఎదుగుదల నిలిచిపోవడంతోపాటు ఆకలి మందగించడం, ఇతర వ్యాధులు వ చ్చే అవకాశం ఉందన్నారు. ఇవి ప్రేగుల్లో నివాసం ఏర్పరుచుకొని వేల సంఖ్యలో గుడ్లు పెట్టి మల విసర్జన ద్వారా బయటకు వచ్చి బాహ్య వాతావరణా న్ని తట్టుకొని ఏళ్ల తరబడి జీవించి ఉంటాయన్నారు. నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు 400 మి.గ్రా. మాత్రలను ఒక సంవత్సరం నుంచి 2 సంవత్సరాలలోపు వారికి సగం మాత్ర, అలాగే 2 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక మాత్ర పూర్తిగా



అందించి వీటిని నివారించవ చ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ నర్సింగ్ అధికారి నూర్జహాన్ బేగం, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం తాతరాజు శ్రీ నివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుంటిపల్లి శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మేరిగ అశోక్, సూపర్‌వైజర్ పద్మ, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉద్దగిరి శ్రీనివాస్, రాజశేఖర్, ఆశా, సీత, ఉపాధ్యాయులు, అ ధ్యాపకులు, ఇతర ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కృషితో నెరవేరనున్న .. పేదల సొంత ఇంటి కల

. 2 వేల 160 సింగిల్ బెడ్‌రూం ఇండ్లు
.. 80 శాతం పూర్తయిన పనులు
.. దసరాలోపు పేదలకు పంపిణీకి సిద్ధం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా కృషిచేసి పట్టణ పరిధిలో ఫణిగిరిగట్టు సీతారామచంద్రస్వామి దేవాలయ సమీపంలో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం 80శాతం పనులు పూర్తి చేసుకొని త్వరలో నియోజకవర్గంలోని పేద, బడుగు, బలహీనవర్గాలకు పంపిణీకి హౌసింగ్, రెవిన్యూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పేదలకు సింగిల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు చేస్తున్న కృషి త్వరలో సాకారమై పేదల కళ్లలో వెలుగులు నింపే వారి చిరకాల స్వప్నం నెరవేరబోతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణశాఖ మం త్రిగా ఉన్న సమయంలో ఫణిగిరిగట్టు సీతారామచంద్రస్వామి భూములలో 77.31 కుంటల ఎకరాల భూమిని పేదల ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



మోడల్ కాలనీ అపార్ట్‌మెంట్‌లుగా 2,160 ఇండ్లను 135 బ్లాక్‌లుగా ఒక్కొక్క బ్లాక్‌లో 16 ఇండ్లు అపా ర్ట్‌మెంట్లుగా నిర్మించి ఇచ్చేందుకు మొదట రూ.8 కోట్లు చెల్లించడం జరిగింది. అంతేగాకుండా ఇదే ప్రాంతంలో మరో 34.10 కుంటల ఎకరాల భూమిని రూ.6.81 కోట్లు చెల్లించి మరో 1500 ఇండ్లను ఇండిపెండెంట్‌గా ఇచ్చేందుకు అప్పటి ప్రభుత్వంలో అనుమతులు ఇచ్చారు.

అయితే ఇండ్ల నిర్మాణం ప్రా రంభించిన సమయంలో కొన్ని నెలలకే ఎన్నికలు వచ్చి ప్రభుత్వం చేజారడంతో ఈ ఇండ్ల నిర్మాణం పనులు 10 సంవత్సరాలు నిలిచిపోయాయి. తిరిగి 2023 ఎన్నికలలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో తిరిగి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేదల ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను రూ.60 కోట్లకు గాను రూ.30 కోట్లు కేటాయించి తిరిగి నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించడంతోపాటు ఇండ్ల నిర్మాణం పూర్తిగా నాణ్యతతో నిర్మి ంచేలా ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లా కలెక్టర్‌ను 15 రోజులకొకసారి ఇండ్ల నిర్మాణ ప్రగతి విషయంలో పరిశీలన చేసే విధంగా చూస్తూ 2,160 ఇండ్ల ను 80శాతం పూర్తి చేయడం చేశారు. ఈ 2,160 ఇండ్లను 135 బ్లాక్‌లుగా విభజించి ఒక్కొక్క బ్లాక్‌లో 16 ఇండ్లు నిర్మిస్తూ ఇప్పటి వరకు 110 బ్లాక్‌ల ఇండ్ల నిర్మాణం పూర్తి చేయటం జరిగింది. మరో రెండు నెలల్లో ఈ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి దసరాలోపు పేదలకు ఇండ్ల పంపిణీ చేయనున్నట్లు అధి కారులు తెలుపుతున్నారు. ఈ కాలనీకి 4 కిలోమీటర్ల వరకు సిసి రోడ్లు, డ్రైనేజీతోపాటు తాగునీటి కోసం 2 వాటర్ సంప్‌లు ఏర్పాటు చేశారు. అలాగే కా లనీ మొత్తం ప్రత్యేకంగా సెంట్రల్ లైటింగ్‌తో ప్రత్యేక విద్యుద్దీకరణతోపాటు కాలనీ మొత్తం మొక్కలు నాటుతున్నారు. ఈ జి ప్లస్ ఆపార్ట్‌మెంట్ మోడల్ కాలనీ ఇండ్లు రాజకీయ పార్టీలకతీతంగా అధికారుల ద్వారా సర్వే నిర్వహించి వారికి అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో తమ సొంత ఇంటి కల నె రవేర్చేందుకు కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు జేజేలు పలుకుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్లపై ఇలా.. వాహనాలు వెళ్లేదెలా ...?

.. ప్రధాన రహదారిలో మూగ జీవాల తిష్ట
.. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారిలో మూగ జీవాల సంచారం అవి ఎక్కడ పడితే అక్కడ తిష్ట వేసుకొని ఉండిపోవడం వల్ల భారీ వాహన దారులు, ఇతర వాహనాలు, ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. సోమవారం ఉదయం 10 గం. సమయంలో రద్దీగా ఉండే కోదాడ రహదారిలో కొత్త బస్టాండ్ ఎదురుగా సర్కిల్‌లో ఈ ఎద్దులు, ఆవులు ఇష్టం వచ్చినట్లుగా రోడ్డు మీద కూర్చుండిపోవడంతో చాలాసేపు ట్రాఫిక్ నిలిచి పో యి వాహనదారులు, ప్రయాణీకులు



ఇబ్బందులపాలయ్యారు. పట్టణంలో సుమారుగా 15 నుంచి 20 వరకు ఉన్న ఈ మూగజీవాలైన ఎద్దులు, ఆవులు ప్రధాన సర్కిళ్లలో రోడ్లపై ఇష్టం వచ్చిన విధంగా రాత్రనక, పగలనక ఎప్పుడు పడితే అప్పుడు పడుకొని ఉంటుండటంతో నిత్యం పట్టణవాసులు, వాహన దారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పశువులను, మూగ జీవాలను రోడ్లపై ఉండకుండా నియంత్రించాల్సిన మున్సిపల్ అధికారులు స్పందించ కపోవడంతో ప్రజలకు, వాహనదారులు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు నడిపేవారు కాస్త అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగి మ నుషుల ప్రాణాలతోపాటు మూగ జీవాల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఈ విషయంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్, మున్సి పల్ సిబ్బంది సంయుక్తంగా రోడ్లపై మూగ జీవాలు రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు వీటిని వెంటనే సమీపంలోని గోశాలకు తరలించి ప్రజల ప్రా ణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితం

*నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త*

;నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు ఎంపీడీవో యం. యర్రయ్య వెల్లడించారు. నులి పురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని అందుకోసం చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలని వారు చెప్పారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకుని సోమవారంనేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చెరువుమాధారం ప్రభుత్వ పాఠశాలలో మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు ఎంపీడీవో యం. యర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపానికి నులి పురుగులే ప్రధాన కారణమని, వీటిని పట్టించుకోకపోతే ప్రాణాంతక పరిణామాలు సంభవిస్తాయన్నారు. అన్ని అంగ న్వాడీ కేంద్రాలు, పాఠశాల లు, కళాశాలల్లో నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తారన్నారు.

## 17న ముత్యాలమ్మ జాతర
## .. 17, 18, 21న మూడు రోజుల జాతర

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి ఏడాది శ్రావణమాసంలో నిర్వహించే గ్రామ దేవత అయిన పోచమ్మ, ముత్యాలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహి ంచేందుకు జాతర నిర్వహణ కులపెద్దలు సోమవారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. జాతర నిర్వహణలో భాగంగా ముందుగా గంగమ్మ జా తర ఆదివారం నిర్వహించారు. ఇక 17న ఊరచెరువులో ఉన్న పెద్ద ముత్యాలమ్మ తల్లి జాతర, అలాగే 18న సోమవారం మూడు గుళ్ల ముత్యాలమ్మ జా తర అనంతరం 21న గురువారం కనకదుర్గమ్మ తల్లి జాతర నిర్వహించేందుకు సమావేశంలో వివిధ కుల సంఘాల పెద్దలు, నిర్వాహకులు నిర్ణయించారు. ఈ జాతరకు సంబంధించి ఇప్పటికే పోలీస్‌శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేస్తుండగా పట్టణ మున్సిపాల్టీ ఆధ్వర్యంలో జాతర జరిగే ప్రాంతాల రా క పోకల్లో ఉన్న రహదారులలో కంపచెట్లు తొలగించి గుంతలు పూడ్చే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన హుజూర్‌నగర్‌లో అతిపెద్ద పండుగ, జాతరగా ఈ వేడుక జరగడం ఆనవాయితీగా వస్తుంది. ఈ జాతరకు స్థానికులు ఎక్కడ ఉన్నా ప్రత్యేకంగా ఇక్కడకువచ్చి గ్రామ దేవతను దర్శించుకొని తమ కుటుంబాలను చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేస్తారు.

## మున్సిపాల్టీ ఆధ్వర్యంలో వన మహోత్సవం



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ మున్సిపాల్టీ వంద రోజుల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో వన మహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ ఎం.ప్రవీణ్‌కుమార్‌లు మాట్లాడు తూ ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం చేసే వన మహోత్సవం కార్యక్రమం ప్రతి ఒక్కరు బా ధ్యతగా గుర్తించి పచ్చదనం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మేరిగ అశోక్, ఆస్పత్రి వైద్యబృందం, నర్సులు, హెల్త్ అసి స్టెంట్లుతోపాటు అధికారులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

*నేలకొండపల్లి,ఆగస్టు 11 ప్రభాతవార్త*

:ఇంటికి పెద్ద దిక్కయిన రైతు ఏదైనా కారణంతో చనిపోతే ఆకుటుంబం వీధిన పడకుండా ఆదుకునేందుకు ప్రభుత్వం రైతుబీమా పథకాన్ని అమలు చేస్తోంది. ప్రతి ఏడాది పథకం కాలపరిమితి ఆగస్టు 14వ తేదీతో ముగుస్తుంది. వచ్చే ఏడాది అంటే 202526 సంవత్సరానికి గాను రైతు బీమా పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు ఉన్న రైతుల జాబితాతో పాటు జూన్ 5వ తేదీ వరకు భూ భారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టాదార్ పాసు పుస్తకాలు పొందిన రైతులు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. అర్హులైన రైతులు ఈ నెల 13వ తేదీ లోగా తమ వివరాలతో సంబంధిత ఏఈవోలను సంప్రదించి నమోదు చేసుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. రైతు తరపున ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తూ పథకాన్ని అమలు చేస్తోంది. 18 నుంచి 59 ఏళ్ల వయస్సున్న రైతులు ఈ పథకానికి అర్హులు. నేలకొండపల్లి మండలంలో మొత్తం 20,436 మంది రైతులు ఉండగా, వారిలో గతేడాది12,708 మంది రైతు లను అర్హులుగా గుర్తించి పథకంలో భాగస్వామ్యం చేశారు. వారిలో 67 మంది రైతులు వివిధ కారణాలతో చనిపోగా, రైతు బీమా కింద ఆయా కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందింది. రైతు బీమాను సద్వినియోగం చేసుకోండి మండల ఏవో యం.రాధ వెల్లడిఅర్హులైన రైతులందరికీ రైతు బీమా పథకం వర్తింపు చేస్తామని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి యం.రాధ స్థానిక విలేకరులకు తెలిపారు. మండలంలో కొత్తగా 685 పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చాయి. కొత్త రైతులు ఈనెల 13వ తేదీ లోగా ధరఖాస్తులు అందజే యాలి. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, నామినీ ఆధార్ కార్డుతో సంబంధిత ఏఈవోలను సంప్రదించాలి.